




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం బాపట్ల

శనివారం 18 అక్టోబరు 2025 పేజీలు 8


## అద్దంకికి డయాలసిస్, ఏఆర్‌టి కేంద్రాలు మంజూరు



### త్వరలోనే అందుబాటులోకి రెండు కేంద్రాలు

### నాణ్యమైన వైద్యసేవల దిశగా కూటమి ప్రభుత్వం

### ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి నియోజకవర్గానికి 5 బెడ్ల డయాలసిస్, ఏఆర్టీ (Anti-Retroviral Therapy) కేంద్రాలు మంజూరైనట్లు రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఈ రెండు కేంద్రాలు అద్దంకికి మంజూరయ్యాయని పేర్కొన్నారు. త్వరలోనే ఈ రెండు కేంద్రాలకు అవసరమైన పనులు చేపడతామని, వీలైనంత త్వరలో వీటిని ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వస్తామని స్పష్టం చేశారు. డయాలసిస్ కేంద్రం ద్వారా కిడ్నీ రోగులకు, ఏఆర్టీ కేంద్రం ద్వారా హెచ్ఐవీ వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నట్లు ప్రకటించారు. ఈ రెండు కేంద్రాలకు సంబంధించి భవనం నిర్మాణాలు, ఆధునిక వైద్య పరికరాలు, అవసరమైన ఇతర వసతులు కల్పించేందుకు తగిన చర్యలు చేపడుతామని తెలిపారు. ఇప్పటివరకు కిడ్నీ సమస్యలతో బాధపడుతున్న రోగులు డయాలసిస్ కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉందని, ఈ కేంద్రం అందుబాటులోకి వస్తే అద్దంకిలోనే సేవలు పొందవచ్చన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవల విస్తరణ దిశగా చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. అద్దంకికి డయాలసిస్, ఏఆర్టీ కేంద్రాలను మంజూరు చేసినందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు.




## రాచర్ల గేట్, సగిలేరు వాగు సమస్యలు పరిష్కరించాలి

### సీఎం చంద్రబాబుకు విన్నవించిన గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

సూర్యప్రతినిధి, ఒంగోలు

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి సచివాలయంలో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా గిద్దలూరు నియోజకవర్గంలోని పలు సమస్యలను సీఎం దృష్టికి తీసుకొని వెళ్లి వాటిని పరిష్కారం చేయాలని వినతిపత్రం అందచేశారు. గిద్దలూరు పట్టణంలో ప్రధాన సమస్యలైన రాచర్ల రోడ్డు రైల్వే గేట్ సమస్యను పరిష్కారం చేయాలని, సగిలేరు వాగు మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని, నియోజకవర్గంలో సిమెంట్ రోడ్లు, లింక్ రోడ్లను అభివృద్ధి చేయాలని కోరారు. ఎమ్మెల్యే వినతులను పరిశీలించిన సీఎం వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

## ప్రజలంతా ఆరోగ్యంగా ఆనందంగా ఉండాలి



### పేదల వైద్య ఖర్చులకు సీఎం రిలీఫ్ కొండంత అండ

### 45 మందికి రూ.30.14 లక్షలు మంజూరు

### చెక్కులను పంపిణీ చేసిన మంత్రి డాక్టర్ స్వామి

టంగుటూరు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రజలు ఎటువంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయం, ఆలోచన అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తూర్పు నాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో 45 మంది లబ్ధిదారులకు రూ.30.14 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు ఎటువంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయం, ఆలోచన అని అన్నారు. అందులో భాగంగా పేద ప్రజలు ఆనారోగ్యం పాలై ఆసుపత్రి ఖర్చుల కోసం చాలా మంది ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవడం జరుగుచున్నదన్నారు. వారిలో కొండపి నియోజకవర్గ పరిధిలో 45 మందికి 30 లక్షల 14 వేలు మంజూరు కాగా, వారికి ఈ రోజు చెక్కులను ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు కొండపి నియోజకవర్గంలో 925 మంది లబ్దిదారులకు 7 కోట్ల 57 లక్షల 64 వేల రూపాయల మేర ఆర్థిక సహాయం అందించినట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభు త్వం ప్రజా సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్నదన్నారు. ఈ రోజు కూటమి ప్రభుత్వం పరిశ్రమలను ప్రోత్సహిస్తూ పెద్దఎత్తున పెట్టుబడులను తీసుకురావడం జరుగుతుందన్నారు. ప్రతి పౌరునికి అవసరమైన వైద్య సేవలను అందించి వైద్య ఖర్చు తగ్గించేలా చర్యలు తీసుకున్నామని మంత్రి స్వామి తెలియజేశారు.

## ఈ ఖరీఫ్‌లో 15 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాలి

### ముందస్తు ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి

### జిల్లా సంయుక్త కలెక్టర్ గోపాలకృష్ణ ఆదేశాలు



8 లో...

## షాపింగ్ సందడిని వినియోగించుకోవాలి

### సూపర్ జిఎస్టీ - సూపర్ సేవింగ్స్‌లో కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్

సూర్యప్రతినిధి, బాపట్ల

బాపట్ల షాపింగ్ సందడిని ప్రతి ఒక్కరు వినియోగించు కోవాలని జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్ ప్రజలకు పిలుపు నిచ్చారు. శుక్రవారం స్థానిక టీ.టీ.డీ కళ్యాణ మండపంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ పాల్గొని స్టాల్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం గురించి ప్రజల్లో అవగాహన




కల్పించడానికి ఈ నెల 13 నుండి 19 వరకు ప్రజల్లో అవగాహన కల్పించ డానికి వివిధ రకాలను కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. బాపట్ల షాపింగ్ సందడి లో ప్రజలకు కావలసిన నిత్యవసర వస్తువులు, ఎలక్ట్రానిక్ వస్తువులు, మోటార్ వాహనాలకు సంబంధించిన స్టాల్స్‌ను ఏర్పాటు

మిగతా 6లో

## ఉద్యోగ బాధ్యతను మరవొద్దు

### నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సస్పెండ్ చేస్తా

### గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలి

### జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులకు హెచ్చరిక

ఒంగోలు, మేజర్‌న్యూస్ : గ్రామాలు అభివృద్ధి చెందడం అంటే జిల్లా అభివృద్ధి చెందటమే. మండల స్థాయిలో అభివృద్ధి అధికారులుగా ఉన్న మీరు ఈ ప్రధాన కర్తవ్యాన్ని నిర్లక్ష్యం చేస్తే ఎంత మాత్రమూ సహించనని జిల్లా కలెక్టర్ పి.రాజా బాబు హెచ్చరించారు. ఎస్సీ ప్రజలు మెజార్టీగా ఉండే గ్రామాలలో ప్రధాన మంత్రి అనుసూచిత్ జాతి అభ్యుదయ యోజన (పీఎం – ఏజేఏవై) పథకం అమలుపై శుక్రవారం ప్రకాశం




భవనంలో ఆయన అధ్యక్షతన జిల్లా స్థాయి కన్వర్జేన్స్ కమిటీ సమావేశం జరిగింది. వివిధ శాఖల ఉన్నతాధికారులు, ఎంపీడీవోలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మా నాయక్ మాట్లాడుతూ ఈ పథకంలో భాగంగా ప్రధానంగా గ్రామస్థాయిలో విద్యా, వైద్యం, తాగునీరు, పారిశుద్ధ్యం, సామాజిక భద్రత, గ్రామీణ రోడ్లు, ఇళ్ల నిర్మాణం, విద్యుత్, మెరుగైన వ్యవసాయ విధానాలు, ఆర్థిక సమ్మిళితం, డిజిటైజేషన్,

మిగతా 6లో

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## జిఎస్టీతో పేద మధ్యతరగతికి మేలు: గంగరాజు



నిజాంపట్నం, మేజర్ న్యూస్: కేంద్ర ప్రభుత్వం నిత్యవసర వస్తువులపై జీఎస్టీ తగ్గించి పేద మధ్య తరగతి ప్రజలకు ఎంతో మేలు చేసిందని బీసీ సంక్షేమ సంఘం బాపట్లజిల్లా యువజన అధ్యక్షుడు పచ్చుపట్ల గంగరాజు అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మాట్లాడుతూ పేద మధ్య తరగతి కుటుంబాల వారును ఆర్థికంగా బలోపేతం చేసేందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీ సంస్కరణను తీసుకువచ్చిందని గంగరాజు తెలిపారు. జీఎస్టీ తో ధరలు తగ్గించడంతో ప్రజలకు భారం తగ్గిందని జిఎస్టి సంస్కరణలతో నిత్యవసర వస్తువులు గృహ పరికరణాల వస్తువులు, ఔషధాలు, ఉత్పత్తి వస్త్రాలు, ఎలక్ట్రికల్ వస్తువులు, అనేక రకాల వస్తువులపై ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. నిజాంపట్నం వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులు మైలా నరేష్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి షాపు వద్ద జిఎస్టి తగ్గింపు ధరలతో బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు ఉన్నాయని కావున ప్రజలకు తెలిసే విధంగా యాజమాన్యం బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలియజేశారు.




## పచ్చదనం పరిశుభ్రతతో గ్రామసీమలు అభివృద్ధి

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: పచ్చదనంతో కూడిన పరిశుభ్రతకు గ్రామసీమలు అభివృద్ధి చెందేలా సర్పంచ్, ఉప సర్పంచ్, కార్యదర్శిలు కృషి చేయాలని ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి తెలియజేశారు. ఈ సందర్భముగా థీమ్-5 క్లిన్ మరియు గ్రీన్ విలేజ్ శిక్షణ కార్యక్రమం రెండవ రోజైన శుక్రవారం నిజాంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ గ్రామాల పరిస్థితి కార్యక్రమాల అమలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించేనిధులు సద్వినియోగ పరుచుకోవాలి అన్నారు. మరియు గ్రామాలలో పరిశుభ్రతను కాపాడేందుకు చెత్త సేకరణ కేంద్రాలలో నిల్వచేడం వీధులను శుభ్రంగా ఉంచడం లాంటి అంశాలపై అవగాహన కల్పించి డ్వాక్రా సంఘాల మహిళలకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఏవో టి. లక్ష్మీకాంతమ్మ, పంచాయితీ కార్యదర్శులు మోడీ శ్రీనివాసరావు, సిరాజ్, స్రవంతి, శివ లీల, మరియు వివోఏలు, యానిమేటర్లు పాల్గొన్నారు.



## శానిటేషన్‌తో గ్రామాలు పరిశుభ్రం

నగరం, మేజర్‌న్యూస్: ప్రతి రోజూ గ్రామాల్లో శానిటేషన్ చేయటంతో పరిశుభ్రంగా ఉండటమే కాకుండా అంటు రోగాలు దరిచేరవని స్థానిక ఎంపీడీఓ బొర్రా శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో క్లీన్ అండ్ గ్రీన్‌పై ఎస్‌హెచ్‌జి విఓఏలు, సభ్యులకు ఒక్క రోజు నిర్వహించిన శిక్షణ తరగతుల్లో ఆయన పాల్గొని మాట్లాడుతూ పిల్లలు విద్యాభివృద్ధిలో ముందుంటే ఆర్థికంగా కుటుంబాలు అభివృద్ధి చెందటమేగాక, స్వచ్ఛ కార్పొరేషన్, దీన్‌దయాళ్ ఉపాధ్యాయ పథకాల ద్వారా అందజేసే అవార్డుల ద్వారా వచ్చే నగదు బహుమతులతో గ్రామాల్లో మరింత అభివృద్ధి సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో ఎస్‌హెచ్‌జి విఓఏలు, సభ్యులు, ఆయా పంచాయితీ కార్యదర్శులు వై. రాంబాబు, కె. రవికుమార్, ఐటీసీ ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.



## పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డ్ యాదవపాలెం మురళీ గోపాల్ కృష్ణ మందిరం ప్రక్కన గల డ్రైన్ పనులను మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు అధికారులతో కలసి పరిశీలించారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ రవి కుమార్, కాంట్రాక్టర్, మున్సిపల్ సిబ్బంది, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ మద్యం ఎక్కడా లేదు



నగరం, మేజర్ న్యూస్: స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నకిలీ మద్యం ఎక్కడా లేదని, ప్రజలు అపోహతో అబద్దాలు నమ్మవద్దని స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సిఐ మార్టూరి శ్రీరామ్‌ప్రసాద్ అన్నారు. శుక్రవారం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ చెరుకుపల్లి, నగరం, నిజాంపట్నం మండలాల్లో 13 మద్యం షాపులుండగా, ఇప్పటి వరకు ఒక్క నకిలీ మద్యం కేసు కూడా నమోదు కాలేదన్నారు. నకిలీ మద్యం అరికట్టేందుకు అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని, నిరంతరం మద్యం దుకాణాల్లో తనిఖీలు చేస్తున్నామని, ఎప్పటి కప్పుడు మద్యం బాటి ళ్ళను రసాయన పరీక్షలకు పంపుతున్నామ న్నారు. ఇప్పటికే 186 తనిఖీలు నిర్వహించి, 34 రసాయన పరీక్షలు చేయించగా, ఎక్కడా కల్తీ లేదని రిపోర్టుల్లో తేలినట్లు ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎపి ఎక్సైజ్ సురక్ష పేరుతో మొబైల్ అప్లికేషన్ విడుదల చేశారని, ప్రతి ఒక్కరూ ఈ అప్లికేషన్‌ను డౌన్‌లోడ్ చేసికొని మద్యం బాటిల్‌పై ఉన్న క్యూఆర్ కోడ్ స్కాన్‌చేస్తే బాటిల్ కు సంబం ధించిన పూర్తి వివరాలు లభ్యమౌతాయని తెలిపారు. లైసెన్సీదారులందరూ ఈ అప్లికేషన్ ద్వారా బాటిల్ స్కాన్ చేసిన తర్వాతే వినియోగదారులకు అమ్మకం చేయాలని ఆదేశించారు. తొలుత స్థానిక మద్యం దుకాణాలను తనిఖీచేసి, ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు పాటిస్తూ, ఎంఆర్‌పీ ధరలకే మద్యం విక్రయాలు చేయాలని సూచించారు. ఆయనతోపాటు ప్రొహిబిషన్ ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఎ. విజయలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

## గూగుల్ డేటా సెంటర్‌తో రాష్ట్ర అభివృద్ధి



చెరుకుపల్లి, మేజర్ న్యూస్: విశాఖ కేంద్రంగా 87.250 కోట్లుతో గూగుల్ ఏర్పాటు చేయనున్న డేటా సెంటర్ తో రాష్ట్ర అభివృద్ధిలో కొత్త అధ్యాయం ప్రారంభం కానుందని రేపల్లె పొలిటికల్ మేనేజర్ పూషడపు కుమార్ స్వామి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గూగుల్ తో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేక ఐటి దిగ్గజ సంస్థలు విశాఖని ఎంపిక చేసుకోవడం రాష్ట్రంలోని వనరులకు లభిస్తున్న గౌరవంగా భావిస్తున్నాము అని ఆయన అన్నారు. దీని ద్వారా బ్రాండ్ ఏపీకి పెట్టుబడి దారులే ప్రచారకర్తలన్న నినాదాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరోసారి నిజం చేసి చూపించారన్నారు. గూగుల్ డేటా సెంట్రల్ ద్వారా రాష్ట్రంలో ఉద్యోగ అవకాశాలు, భారీ పెట్టుబడులు, అత్యాధినిక టెక్నాలజీతో వ్యాపార వాతావరణం ఏర్పడుతుందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐటీ మంత్రి లోకేష్ శ్రమతో గూగుల్ ఒప్పందం ద్వారా దేశ చరిత్రలోనే అతిపెద్ద సింగిల్ ఎఫ్ డిఐ సాధించటం జరిగిందన్నారు. 2029 నాటికి ఒక్క ఐటీ రంగంలోనే ఐదు లక్షల ఐటీ ఉద్యోగాలు కల్పించాలి అనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ఒక్కో అడుగు ముందుకు వేస్తుందన్నారు. గూగుల్ సహా మిగిలిన సంస్థల డేటా సెంటర్ల జిసిసిల ఏర్పాటుతో విశాఖ దేశంలోని మొట్టమొదటి ఏఐ నగరముగా రూపుదిద్దుకుంటుందని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో పోటీ పోరుగు రాష్ట్రాలతోనే కాదు ప్రపంచం తోనే అని చాటి చెపుతున్నందుకు ఎంతో ఆనందంగా ఉంది అన్నారు. ఓటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో మరిన్ని భారీ పెట్టుబడులు వస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు.




## పత్రికా స్వేచ్ఛను హరించటం బాధాకరం

నగరం, మేజర్‌న్యూస్: రాజ్యాంగం ప్రసాదించిన పత్రికా స్వేచ్ఛను పోలీసులు హరించటం బాధాకరమని, విలేకర్లపై పోలీసులు చేస్తున్న దాడులు సరైనవి కావంటూ శుక్రవారం స్థానిక మండల తహశీల్దారు జి. నాంచారయ్యకు స్థానిక మండల పత్రికా విలేకర్లు, పలు ప్రజాసంఘాల నాయకులు విజ్ఞప్తి చేశారు. గత కొంత కాలంగా రాష్ట్ర వ్యాప్తంగా ఓ దినపత్రిక (నేటి దినపత్రిక సూర్య కాదు) కార్యాలయాలు, ఆ పత్రిక విలేకర్లపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని, పత్రికా స్వేచ్ఛను కాపాడేందుకు అక్రమంగా పెట్టిన కేసులు ఎత్తివేయాలని, పోలీసుల వేధింపులు వెంటనే నిలుపుదల చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో పత్రికా విలేకర్లు, ప్రజాసంఘాల నాయకులు సిహెచ్. సురేష్‌బాబు, కెజె విల్సన్‌బాబు, సిహెచ్. కుమార్ బాబు, ఇంకొల్లు రామకృష్ణ, పాగోలు వెంకటేశ్వరరావు, కొండలురెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ డ్యూటీల నుంచి అంగన్వాడీలను మినహాయించాలి



వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు అంగన్వాడి కార్యకర్తలను పెన్షన్ల పంపిణీ డ్యూటీ నుంచి మినహాయింపు ఇవ్వాలని అంగన్వాడీ కార్యకర్తలు శుక్రవారం ఎంపీడీవో పి రవికుమార్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా అగస్టిన్ మాట్లాడుతూ మండలం లోని అంగన్వాడీలకు పెన్షన్ డ్యూటీల నుంచి మినహాయింపు ఇవ్వాలని, ఇప్పటి కే పని భారం పెరిగి టెన్షన్ తో విధులు నిర్వహిస్తున్నారని వారికి ఐసిడిఎస్ విధులు మినహా మరే ఇతర పనులు అప్పగించవద్దని కోరారు. ఈ మేరకు అంగన్వాడీలకు మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖకు సంబంధం లేని పనులు కేటా యించవద్దని, పెన్షన్ డ్యూటీలనుండి మినహా యించాలని మహిళ అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ అన్ని జిల్లా కలెక్టర్ కార్యా లయాలకు ఉత్తర్వులు జారీ చేసారని గుర్తు చేశారు. అయితే సర్క్యులర్ జారీ అయ్యి 2 నెలల గడిచి నా అంగన్వాడీల కు పెన్షన్ డ్యూటీ లు రద్దు చేయలేదని, వెంటనే శిశు సంక్షేమ డైరెక్టర్ వారి ఉత్తర్వులు ప్రకారం అంగన్వాడీ లకు పెన్షన్ డ్యూటీ లను రద్దు చేయాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో యూనియన్ నాయ కులు కె.సువర్ణ, ఎమ్.మేరీ, బొడ్డు జయప్రద, ఎమ్.విజయదుర్గ, టి.తిరుపతమ్మ పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్సీ ఎం.జె.మాణిక్యరావు శతజయంతి




చీరాల, మేజర్‌న్యూస్: మాజీ ఎమ్మెల్సీ ఎం.జె. మాణిక్యరావు శతజయంతి వేడుకలు శుక్రవారం స్థానిక సెయింట్ మార్క్స్ లూథరన్ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ గారపాటి పుష్పరాజు అధ్యక్షత వహించగా విశిష్ట అతిథిగా మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు హాజరయ్యారు. కార్యక్రమానికి ముందుగా ఎం జె మాణిక్యరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వివిధ ప్రజా సంఘాలు, రాజకీయ నాయకులు, విద్యావేత్తలు, సామాజిక కార్యకర్తలు ఆయన సేవలను స్మరించుకు న్నారు. ఈ కార్యక్రమం లో ఎం. జె.మాణిక్యా రావు కుమారుడు విజయ్ కుమార్ , ఏసీ కాలేజ్ ప్రిన్సిపల్ మోజెస్, సెయింట్ మార్క్స్ లూథరన్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ శీలం విద్యాసాగర్, విద్య కాలేజ్ డైరెక్టర్ ప్రకాష్ రావు పూర్ణచంద్రరావు, రిటైర్డ్ లైబ్రేరియన్ పుల్లగూర జయశీలరావు, సిహెచ్. చలపతిరావు, మహేష్ ప్రమీల రాణి ,వెంకటేశ్వర రెడ్డి, డిసి.విద్యా సాగర్ ,విస్తర్ల విజ్ఞాన్ కుమార్,మూకిరి రత్న శేఖర్, సోమయ్య శాస్త్రి, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ భద్రాచారి ,నీలం శామ్యూల్ మోజెస్, కట్ట రాజ్ వినయ్ కుమార్,స్థానిక ప్రజలు,పుర ప్రముఖులు , అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## సమస్యలపై దృష్టి పెడతాం: గౌరీ అమర్నాథ్

చీరాల రూరల్ మేజర్‌న్యూస్: క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ఆదేశాల మేరకు శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చీరాల తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మద్దులూరి గౌరీ అమర్నాథ్ పాల్గొని ప్రజల నుండి అర్జీలు స్వీకరించి కన్సన్ డిపార్ట్మెంట్స్ కు పంపించి త్వరగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మొత్తం సుమారుగా 90 అర్జీలు రాగా పెన్షన్ 20 అర్జీలు ఇళ్ల స్థలాలు 65 అర్జీలు ఇతర సమస్యలు 5 అర్జీలు అందాయని తెలిపారు. కార్యక్రమంలో చీరాల మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం , ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్ , జనసేన పార్టీ నాయకులు గూడూరు శివరాం ప్రసాద్, కౌన్సిలర్ సత్యానంద, నాగలక్ష్మి , గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

## టపాసుల షాపులకు అనుమతులు తప్పనిసరి



కొల్లూరు, మేజర్‌న్యూస్: టపాసులు అమ్ముకోవటానికి షాపులు పెట్టేవారు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని కొల్లూరు ఎస్ఐ జానకి అమర వర్ధన్ తెలిపారు. శుక్రవారం ఎస్ఐ మాట్లాడుతూ కొల్లూరులో ఎన్ని షాపులు పెడుతున్నారు అన్ని షాపుల వారు ప్రభుత్వ నిబంధనల ప్రకారం తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలన్నారు. కొన్ని షాపులకు లైసెన్సులు తీసుకుని ఎక్కువ షాపులు పెడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఎవరైనా అనుమతులు లేకుండా షాపులు పెడితే చట్టపైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ అన్నారు.

# గొట్టిపాటి లక్ష్మీ చొరవతో నిండిన చెరువులు

**పశువులకు, పశుపోషకులకు తప్పిన ఇక్కట్లు**

**డాక్టర్ లక్ష్మీ దంపతులకు కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు**



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ చొరవతో మండలంలో గల పలు చెరువులను ఆయా గ్రామాల చెందిన ప్రజలు సాగర్ నీటితో నింపుకున్నారు. గతంలో చెరువులలో నీళ్లు లేకపోవడంతో పశువులకు తాగటానికి కూడా నీళ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పలు గ్రామాలకు చెందిన ప్రజలు డాక్టర్ లక్ష్మీ దంపతుల దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన గొట్టిపాటి లక్ష్మీ టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత సాగర్ జిల్లా ఎన్ఎస్పి అధికారులతో మాట్లాడారు. దీనితో ఆ గ్రామాల్లో గల చెరువులను సాగర్ జలాలతో నింపేందుకు మార్గం సుగమయింది. మండలంలోని మారెళ్ళ, నాయుడుపాలెం పూరిమెట్ల, శంకరాపురం, నూజిల్లపల్లి చెరువులను సాగర్ నీటితో రైతులు నింపుకున్నారు. అదేవిధంగా శుక్రవారం పాలెం వేంపాడు గ్రామాలతోపాటు పలు గ్రామాల్లో గల చెక్ డ్యాములను కూడా సాగర్ జలాలతో నింపుకున్నారు. ఆగ ఆయా గ్రామాల్లో గల చెరువులను సాగర్ నీటితో నింపడంతో భూగర్భ జలాలు పెరిగాయని గ్రామస్తులంటున్నారు. భూగర్భ జలాలు పెరగడంతో బోరులు ద్వారా నీళ్లు బాగా వస్తున్నాయని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. చెరువులను కుంటలను సాగర్ జలాలతో నింపడంతో పశువులకు ఇబ్బందులు తొలగిపోయాయని పశు పోషకులు అంటున్నారు. సాగర్ జలాలతో చెరువులను నింపటానికి కృషిచేసిన దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్‌కు ఆయా గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.



## తహసిల్దార్‌కు ఎమ్మార్పీఎస్ నాయకుల వినతి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు శుక్రవారం గిద్దలూరు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సుప్రీంకోర్ట్ ప్రధానన్యామూర్తి బి.ఆర్.గావాయిపై దాడి జరిగినందుకు దళిత ఆత్మ గౌరవ నిరసనప్రదర్శన చేసి మండల తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ దాడి దళిత పీడిత వర్గాల ప్రజలను మనో వేదనకు గురిచేసింది దళిత నాయకులందరు దాడిని ఖండించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గిద్దలూరు ఇంచార్జ్ కొండేపోగు దేవప్రభాకర్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్మునూరి వెంకటేశ్వర్లు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పందిటి రజని కుమార్, గుర్రం దానియేలు చెరుకుపల్లి లక్ష్మయ్య ఎమ్మార్పీఎస్ నాయకులు బొమ్ముయిర్మీయా(బాలు), చందాల కాశయ్య, చందాల చిన్నకాశయ్య, దార మారయ్య, గుర్రంప్రసాద్, కొమ్మునూరి ఓబయ్య, గార్లపాటి రాజు, దుగ్గెపోగు రామయ్య, దాసరి కృపయ్య, కొమ్మునూరి వీరయ్య, గుర్రం జయరావు, సామాజికవేత పెరికే జయరావు, ఎమ్మార్పీఎస్ యువనాయకులు సిరివెళ్ల ఆంథోనీ (విజయ్), పందిటి ఏడిద్య, సగినాల అశ్విని, సందాల బాబు, పెరికే కుమార్, పందిటి శ్రీకాంత్ పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన కృష్ణకిశోర్

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని చిలిరాల కళ్యాణ మండపంలో కందుల ప్రతాప్ రెడ్డి రంగలక్ష్మమ్మ, కందుల చంద్రశేఖర్ రెడ్డి, హేమలత పిలుపు మేరకు వివాహ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల కృష్ణ కిశోర్ రెడ్డి పాల్గొని వధూవరులు సింగర సాయి ప్రతాప్ రెడ్డి, గీతా కావ్యలను ఆశీర్వదించారు. వీరితో పాటుగా అంబవరం శ్రీనివాస్‌రెడ్డి, శివారెడ్డి, రాఘవరెడ్డి, అభిమానులు తదితరులు పాల్గొని ఆశీర్వదించారు.

## త్రిపురసుందరి అమ్మవారికి విశేష పూజలు





త్రిపురాంతకం, మేజర్ న్యూస్: మండల పరిధిలోని త్రిపురాంతకం క్షేత్రంలో స్వయంభుగా వెలసిన శ్రీమత్ బాలా త్రిపుర సుందరి అమ్మవారికి శుక్రవారం మహిళలు అధిక సంఖ్యలో వచ్చి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి దర్శించుకున్నారు. శుక్రవారం అమ్మవారి ఆలయంలోని శ్రీచక్రపీఠం వద్ద ప్రత్యేక కుంకుమార్చనలు నిర్వహించారు అమ్మవారికి పసుపు కుంకుమలతో పాటు పట్టు వస్త్రములు గాజులు పూలు నిమ్మకాయ దండలు సమర్పించి కర్పూర నీరాజనాలు సమర్పించారు. అమ్మవారిని నమ్ముకున్న వారికి కోరిన కోరికలు నెరవేరుతాయని ప్రగాఢ మైన విశ్వాసంతో సుదూర ప్రాంతాల నుంచి వచ్చి ఈ శుక్రవారం ప్రత్యేక కుంకుమార్చనలు ఆలయ ప్రధాన అర్చకులు ధూపాటి పాలంకశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి ముందు శ్రీ త్రిపురాంబ సమేత త్రిపురాంతకేశ్వరస్వామి వారి ఆలయంలో భక్తులు త్రిపురాంబ త్రిపురాంతకేశ్వర స్వామివారిని దర్శించుకుని ఆలయ ప్రధాన అర్చకులు ధూపాటి విశ్వం నారాయణ శర్మచే ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. భక్తులకు ప్రధాన అర్చకులు విశ్వం స్వామి భక్తులకు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు.



## 25శాతం రాయితీ జెజి-11 శనగ విత్తనాలు రిజిస్ట్రేషన్

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలలోని వ్యవసాయ అధికారి పి.జ్యోష్ణదేవి రబి 2025-26 సంవత్సరం తర్లుపాడు మండలానికి పప్పు శనగ రకం జెజి-11, 200 క్వింటాలు కేటాయించారు. మండలంలోని ప్రధానంగా తర్లుపాడు, సీతనాగులవరం, రైతు సేవ కేంద్రాలలో ఉన్న రెవెన్యూ గ్రామాలలో శనగ పంట విత్తనాలు నమోదు ప్రక్రియను శనివారం నుండి ప్రారంభించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి తెలిపారు. విత్తనాలు కావలిసిన రైతులు పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డుఆధార్ లింక్ అయిన మొబైల్, ఫోన్ పే యాప్ ఉన్న మొబైల్ తీసుకుని సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా నమోదుచేయించుకోవాలని తెలియజేశారు. విత్తనాలు కొనుగోలు కొరకు నేరుగా రైతు వద్ద నుండి నగదు తీసుకోబడదు. క్యూఆర్ కోడ్ స్కాన్ ద్వారా ఏపి సీడ్స్, ఒంగోలు వారికి రైతులు నగదు చెల్లింపు చేయాలని సూచించారు.

## ఘనంగా శ్రీకృష్ణదేవరాయలు వర్ధంతి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని గిద్దలూరు కాపు సంఘంలో శ్రీకృష్ణ దేవరాయల 496 వర్ధంతి సందర్భంగా కాపు సంఘం అధ్యక్షులు ఎగటీల వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పగడాల రంగస్వామి మున్సిపల్ వైస్ చైర్మన్ ఆర్‌డి రామకృష్ణ, గిద్దలూరు సొసైటీ బ్యాంక్ చైర్మన్ దుత్త బాల ఈశ్వరయ్య పసుపులేటి వెంకటేశ్వర్లు, ఎగటిలపొండు తదితర కాపు సంఘం ప్రముఖులు నాయకులు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్ళు అరెస్ట్

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తిమ్మసముద్రం గ్రామ సమీప పొలాల్లో పేకాట శిబిరంపై ఎస్సై రజియా సుల్తానా శుక్రవారం సాయంత్రం తన సిబ్బందితో దాడి చేసి ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 10,110 నగదు, ఆరు ద్విచక్ర వాహనాలు, రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. వారివెంట ఏ.ఎస్.ఐ. సుబ్బారావు, సిబ్బంది హరికృష్ణ తదితరులు ఉన్నారు.

## నూతన ఉపాధ్యాయులకు ఎపిటిఎఫ్ శుభాకాంక్షలు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చిన్న ముప్పాళ్ళపాడు గ్రామంలో జిల్లా పరిషత్ఉన్నత పాఠశాలలో కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మెగా డిఎస్‌సి ద్వారా ఎంపికై హనుమంతుని పాడు మండలంలో చేరిన నూతన ఉపాధ్యాయులకు ఎ.పి.టీ.ఎఫ్ (ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్) హనుమంతుని పాడు మండల నాయకులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా నాయ కులు మాట్లాడుతూ, విద్యా వ్యవస్థలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, కొత్తగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దే బాధ్యతతో సేవ చేయాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు తమ సేవలతో సమాజ అభివృద్ధికి దోహదం చేయాలని నాయకులు తెలిపారు. శుక్రవారం మండలంలోని మహ మ్మదాపురం, గొల్లపల్లి, వాలిచెర్ల, నందనవనం, సీతారామపురం, ముప్పాళ్ళ పాడు హై స్కూల్స్ నందు నూతన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ మండల అధ్యక్షులు కె వి సుబ్బయ్య, జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్, కనిగిరి జోన్ ఎపిటియఫ్ నాయకులు పి.మాలకొండయ్య, కె.రామ్మోహన్, యం.రామారావు, యన్ రమేష్ బాబు, ఏ.హజరత్ రెడ్డి, షేక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## అడవి పాలెం గ్రామంలో గ్రామ సభ

సంతమాగులూరు మేయర్‌న్యూస్: మండలంలోని అడవి పాలెం గ్రామంలో శుక్రవారం ఉపాధి హామీ పనులపై గ్రామసభను ఆడిట్ బృందం మరియు గ్రామ సర్పంచ్ హనుమంతరావు ఆధ్వర్యంలో నిర్వహించారు ఉపాధి హామీ పనులు ఎన్ని నిర్వహించింది ఏ ఏ చోట్ల నిర్వహించింది విషయాలపై గ్రామసభలో చర్చించారు ఈ కార్యక్రమానికి అధ్యక్షత గ్రామ సర్పంచ్ హనుమంతరావు వహించారు


**RISE Krishna Sai Prakasam Group of Institition s (Autonomous)**

(Approved by AICTE & Affiliated to JNTUK, KAKINADA)
NH-16, Valluru- 523272,Ongole, Prakasam District, A. P.
Webs : www.risekrishnasaiprakasamgroup.edu.in // Ph: 9502835678, 8790145555

**MANAGEMENT ADMISSION NOTIFICATION FOR THE ACADEMIC YEAR 2025-26 For B.Tech. (Cat-B)**

All the Students who are seeking admission for B.Tech under Management quota(Cat-B) in RISE Krishna Sai Prakasam Group of Institutions for the following branches are informed to apply at our College office along with all relevant documents in original with one set of xerox copies on or before 4.00 pm on 23-10-2025.

| Civil | EEE | Mech. | ECE | CSE | CSM | CSD |
|---|---|---|---|---|---|---|
| 18 | 18 | 18 | 72 | 90 | 18 | 36 |

The Admissions under Cat-B can be done as per the guidelines of APSCHE & State Govt. Rules

Sd/- Secretary & Correspodent

సూర్య
www.suryaa.com





## రూ. 60లక్షలతో నూతన రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

బాపట్ల మేజర్ న్యూస్ బాపట్ల మండలం నందిరాజు తోట నుండి జిబిసి రోడ్డుకి వెళ్ళు కనెక్టివిటీ రోడ్డును 60 లక్షల రూపాయలు వ్యయంతో నందిరాజుతోట శివాలయం దగ్గర జరుగుతున్న పనులకు చేసిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు శంకుస్థాపన చేశారు. అనంతరం నందిరాజుతోట గ్రామంలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రం ప్రాంగణ ంలో మొక్కలు నాటి ఆ ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ, బాపట్ల నియోజకవర్గం పరిశీలకులు బొంతు శివసాంబిరెడ్డి,జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ మరియు తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు,అధికారులు పాల్గొన్నారు.



## స్కూల్ గేమ్స్ ఫెడరేషన్‌లో ఉత్తమ క్రీడాకారులు ఎంపిక

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అండర్ 14, అండర్ 17 బాల బాలికలు టేబుల్స్ టెన్నిస్ ఎంపిక జరిగిందని పిఈటి ఉపాధ్యాయుడు ఎన్‌టి ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం జరుగుమల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రీడాకారులు ఎంపికైన శుభసందర్భంగా అభినందన సభ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ మాట్లాడుతూ ఈనెల 24వ తేదీ నుంచి 27వ తేదీ వరకు జరిగే రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీల్లో ఈ క్రీడాకారులు పాల్గొంటారని మరోసారి గుర్తు చేశారు. విద్యతోపాటు క్రీడల్లో కూడా ముందడుగులో ఉండాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.



## గృహప్రవేశ వేడుకల్లో టిడిపి నేత మన్నేపల్లి రవికుమార్

సీ.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పట్టణానికి చెందిన టీడీపీ నాయకులు మారాసుల రాయుడు నూతన గృహప్రవేశ వేడుకల్లో మండల టిడిపి సీనియర్ నాయకులు మన్నేపల్లి రవికుమార్, పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సత్యనారాయణస్వామి వ్రతపూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి నూతన గృహప్రవేశం సందర్భంగా మారాసుల రాయుడుకు అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మన్నేపల్లిరవి కుమార్ సురేష్ బ్రదర్స్, బోయిన రాయుడు, యం.శ్రీనివాసులు, మన్నేపల్లి నవీన్, స్థానికులు పాల్గొన్నారు.

# గూగుల్ రాకతో ప్రపంచం చూపంతా ఏపి వైపు

- డబుల్ ఇంజన్ సర్కారుతో అభివృద్ధి పరుగులు
- డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

దర్శి, మేజర్‌న్యూస్: యువశక్తి చైతన్యం భారత అభివృద్ధికి దోహదపడుతుందని, ప్రధానమంత్రి వర్యులు నరేంద్ర మోడీ కర్నూలు పర్యటన ఆంధ్ర రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే విధంగా ఆయన ప్రసంగం సాగిందని దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ శుక్రవారం ఒక ప్రకటనలో వివరించారు. ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి చేస్తున్న కృషిని ఈ సందర్భంగా ప్రధానమంత్రి అభినందించడం మన రాష్ట్ర ప్రజల అభివృద్ధిగా మనం చెప్పవచ్చు. వికసిత్ భారత్ లక్ష్యం స్వర్ణాంధ్రతోనే సాధ్యమని ప్రధానమంత్రి అభివర్ణించారు. గూగుల్ రాకతో ప్రపంచమంతా ఏపీ వైపు చూస్తుందని ప్రకటించారు. ఆత్మనిర్భార్ భారత్ కు సరికొత్త శక్తిగా ఏపీ ఆవిర్భవించిందన్నారు. ఏపీలో వివిధ ప్రాజెక్టులను 13429 కోట్లతో చేపట్టిన ఆయా పనులకు ప్రధాని నరేంద్ర మోడీ శంకుస్థాపనలో ప్రారంభోత్సవాలు చేసి



ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి పరుగులు తీస్తుందని మరోసారి నిరూపించారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ యువత శక్తి, చైతన్యం భారత దేశ అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ఉత్సవ్ జయప్రదం పై ఆంధ్ర రాష్ట్ర ప్రజల ఉత్సాహాన్ని కొనియాడారు. గత 16 నెలల్లో డబల్ ఇంజన్ సర్కారు అభివృద్ధి ఎజెండాగా పరుగులు తీస్తుందని వివరించారన్నారు. అక్కడ ఢిల్లీ ఇక్కడ అమరావతి అభివృద్ధి దిశగా పరుగులు తీస్తున్నాయని అభివర్ణించడం మనకెంతో ఆనందంగా ఉందన్నారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాల అభివృద్ధి లక్ష్యంగా పూర్వ ప్రధానమంత్రి వర్యులు వరాల జల్లు కురిపించారని డాక్టర్ లక్ష్మీ వివరిచ్చారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ ఐటీ పారిశ్రామిక అభివృద్ధి రంగాలలో దూసుకుపోతుందని వివరించారు. ఇదే స్ఫూర్తితో దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి ప్రాంతంగా మార్చుకుందామని కూటమి ప్రభుత్వాన్ని ఆదరిద్దాం అభిమానిద్దాం అని డాక్టర్ లక్ష్మీ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేస్తూ సంపూర్తిగా సహకరిస్తున్న నరేంద్ర మోడీజీ కి ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఆనందబాబు

భట్టిప్రోలు,మేజర్ న్యూస్:ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి భట్టిప్రోలు మండలానికి చెందిన 10 మంది అనారోగ్యంతో వేరు వేరు ప్రైవేటు వైద్యశాలలలో చికిత్స లు చేఇంచు కున్నారు.చికిత్స కోసం అయిన బిల్లులను వేమూరు నియోజక వర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ కార్యాలయానికి పంపించారు.తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కుల రూపంలో రాచూరు గ్రామం కు చెందినరావూరి రతీదేవి కి రూ 1,44,410 లు,కొలకలూరి మనోహర్ కు రూ 69,802 లు,నన్నేపాముల మౌనిక కు రూ 31,377 లు,సూరేపల్లి గ్రామానికి చెందిన మోర్ల శివరామకృష్ణ కు రూ 1,33,589 లు,కోనేటిపురం గ్రామ నివాసి ఉయ్యూరు



సునీల్ కుమార్ కు రూ 51,580 లు,గొరిగపూడి గ్రామంకు చెందిన అద్దంకి వెంకటేశ్వర్లు కు రూ 40,000 లు,వరికూటివారి పాలెం గ్రామానికి చెందిన వరికూటి మంగమ్మ కు రూ 25,000 లు,పెదలంక గ్రామానికి చెందిన నన్నేపాముల భవాని కి రూ 20,000 లు, వెల్లటూరు గ్రామంకు చెందిన గుగ్గులోతు సాజీ బాయ్ కి రూ 1,30,000 లు,ఐలవరం గ్రామ నివాసి ఆకురాతి రాజ్యలక్ష్మి కి రూ 20,000 లు మొత్తం రూ 6,65,758 లు మంజూరు చేసి ఉన్నారు.మంజూరు అయిన మొత్తాన్ని వారికి,వారి కుటుంబ సభ్యులకు వేమూరు నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో చెక్కు రూపంలో అందచేసిన మాజీ మంత్రి,వేమూరు శాసనసభ్యులు ఆనంద బాబు శుక్రవారం అందించారు.ఈ కార్యక్రమంలో వేమూరు మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ గొట్టిపాటి జయ వెంకట పూర్ణ కుమారి,మాజీ యార్డ్ చైర్మన్ జొన్నలగడ్డ విజయ్ బాబు, వేమూరు వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్పర్సన్ ఊసా రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక కొరత లేకుండా చూడాలి: కలెక్టర్

సూర్య ప్రతినిధి బాపట్ల

ప్రజల అవసరాలకు ఇసుక కొరత లేకుండా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ అధికారులకు సూచించారు.శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని మినీ వీక్షణ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లాలో అందుబాటులో గల ఇసుక రిచ్ వివరాల పై జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ మైనింగ్



శాఖ అధికారిని ఆరా తీశారు. సీసీ కెమెరాలు లేనిచో వారం రోజుల్లో అక్కడ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఆ సీసీ కెమెరాలు వివరాలను పోలీస్ శాఖ అందజేయాలని ఆయన తెలిపారు. చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలని ఆయన అధికారులు సూచించారు. ఇసుక సరఫరా చేసే వాహనాల రిజిస్ట్రేషన్, జిపిఎస్ తప్పనిసరిగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆర్టీవోకు తెలిపారు. ఇసుక సరఫరాకు సంబంధించి కాల్ సెంటర్ ఏర్పాటు చేయాలన్నారు. మైనింగ్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో ఇసుక రీచ్ లను పరిశీలించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇసుక సరఫరా లో ప్రజల నుండి ఐ విఆర్ఎస్ ద్వారా సేకరించిన సమాచారం సంతృప్తికరంగా లేదని ఈ విషయమే తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మైనింగ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్,గనుల శాఖ సహాయ సంచాలకులు రామచంద్ర, జిల్లా రవాణా అధికారి పరంధామ రెడ్డి, చీరాల ఆర్డీవో చంద్రశేఖర్ మరియు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## వరల్డ్ ట్రేడ్ సెంటర్‌ను సందర్శించిన భూమిరెడ్డి దంపతులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రపంచ అగ్రరాజ్యం అమెరికాలోని న్యూయార్క్ నగరంలో ప్రసిద్ధిగాంచిన వరల్డ్ ట్రేడ్ సెంటర్ భవనాలను మండలంలోని అయ్యలూరివారిపల్లె గ్రామానికి చెందిన మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు భూమిరెడ్డి ప్రభంజన వెంకటరెడ్డి దంపతులు సందర్శించారు. అమెరికాలో ఎంఎస్సీ చదువుతున్న భూమిరెడ్డి పెద్ద కుమారుడు బి.వి.సుబ్బారెడ్డి కోరికమేరకు వైస్ ఎంపిపి భూమిరెడ్డి దంపతులు విహారయాత్రలో భాగంగా అమెరికాలోని పలుప్రాంతాలను సందర్శించడంలో భాగంగా న్యూయార్క్ నగరంలోని వరల్డ్ ట్రేడ్ సెంటర్ భవనాలను అదేవిధంగా పలుప్రాంతాల్లోని ప్రదేశాలను సందర్శించారు.

## నేడు అద్దంకిలో పర్యటించనున్న మంత్రి గొట్టిపాటి

అద్దంకి మేజర్‌న్యూస్:విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ శనివారం అద్దంకి నియోజకవర్గం లో పర్యటించనున్నారు. ఉదయం 9 గంటలకు కొరిసపాడు మండలం మేదరమెట్ల గ్రామంలో జరిగే స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొంటారని మంత్రి కార్యాల య ప్రతినిధి తెలిపారు. అనంతరం తమ్మవరం గ్రామంలో బీటీ రోడ్డు ప్రారంభోత్సవం ఉంటుందన్నారు. ఆ తర్వాత సింగరకొండ రోడ్డులోని కాకాని పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సైకిల్ పంపిణీ అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు బంగ్లా రోడ్ లో జరిగే సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో పాల్గొంటారని మం త్రి కార్యాలయ ప్రతినిధి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

# శ్రీకృష్ణదేవరాయల వర్ధంతిలో మండల ప్రముఖులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: విజయనగర సామ్రాజ్యాన్ని పరిపాలించిన శ్రీకృష్ణదేవరాయలు 496వ వర్ధంతి సందర్భంగా అనంతపురం ఉమ్మడిజిల్లాలోని గోరంట్లలో విజయనగర్ కాలనీలో రాయల యువజన సంఘం అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో చరిత్రకారుడు, రచయిత, సంఘసంస్కర్త మైనాస్వామితో కలిసి మండల హిందూ పరిరక్షణ సమితి ప్రతినిధి పత్తిరామ్మూర్తి పాల్గొన్నారు. ఈసందర్భంగా శ్రీకృష్ణదేవరాయలు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విజయనగర సామ్రాజ్యంలో వేలాది దేవాలయాలకు లక్షలాది ఎకరాల భూములను కేటాయించి ఎటువంటి పన్నులను చెల్లించకుండా అదేవిధంగా ప్రముఖ దేవాలయాలకు వజ్రవైడూర్య బంగారు ఆభరణాలను దానం చేసినట్లు కృష్ణదేవరాయలు రచించిన



శాసనాలద్వారా తెలుస్తుందని రాష్ట్రప్రభుత్వం శ్రీకృష్ణదేవరాయలు జయంతి, వర్ధంతి కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించాలని మైనాస్వామి, పత్తి రామ్మూర్తి, పలువురు ప్రముఖులు అన్నారు.

# కొత్త ఆలోచనలతో యువత ముందుకెళ్లాలి

**బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి - జిల్లాస్థాయి యువజన ఉత్సవాల్లో జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు**



ఒంగోలు, మేజర్‌న్యూస్: భారతదేశ అభివృద్ధికి యువతే వెన్నెముక అని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అన్నారు. యువతలోని శక్తి, మేధోసంపత్తి సమాజానికి ఎంతో ఉపయోగపడాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా యువజన వ్యవహారాల శాఖ స్టెప్ ఆధ్వర్యంలో శుక్రవారం క్విజ్ ఇంజనీరింగ్ కాలేజీలో జరిగిన జిల్లా స్థాయి యువజన ఉత్సవాలలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఇతర అతిథులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి, స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువత నుంచి నూతన ఆవిష్కరణలు, ఆలోచనల కోసం సమాజం ఎదురు చూస్తున్నట్లు చెప్పారు. ప్రతి రోజూ నూతన ఆలోచనలు, సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తమ ప్రజ్ఞాపాటవాలను ప్రదర్శించేందుకు యువతకు ఇలాంటి ఉత్సవాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. యువతకు మెరుగైన భవిష్యత్తును కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. తాను కూడా జిల్లాలో ఈదిశగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రత్యేకంగా జిల్లాకు సంబంధించిన ఒక యాప్‌ను అభివృద్ధి చేయిస్తున్నానన్నారు. దీని ద్వారా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వివిధ రంగాలలో నిపుణులైన వారితో జిల్లాలోని యువత అనుసంధానం కావచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన స్టెప్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి పి.శ్రీమన్నారాయణ, కాలేజీ ప్రిన్సిపాల్ హనుమంతరావు, మెప్మా పిడి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన వినూత్న ప్రాజెక్టులను కలెక్టరు సందర్శించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

# అనధికారిక లేఅవుట్లు తొలగింపు





ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ : నగరంలోని పలు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన అనధికారిక లేఔట్లను నగరపాలక సంస్థ అధికారులు శుక్రవారం తొలగించారు. పేర్నమిట్ట ప్రాంతంలో ఈ కార్యక్రమాన్ని పట్టణ ప్రణాళిక విభాగం అసిస్టెంట్ సిటీప్లానర్ సుధాకర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనధికారిక లేఔట్లను రెగ్యులర్ చేసుకునేందుకు ప్రభుత్వం ఈనెల 23వ తేదీ వరకు గడువు ఇచ్చిందని తెలిపారు. నగరంలో లేఔట్‌లు వేసిన వారు ఈ గడువులోపు రెగ్యులర్ చేసుకోవాలని కోరారు. రెగ్యులర్ చేసుకొని వారి లేఔట్లను తొలగిస్తామని హెచ్చరించారు. అనధికారిక లేఔట్‌లోని సర్వే నెంబర్లను ప్రహిబిటెడ్ జాబితాలో చేరుస్తామని పేర్కొన్నారు.



## పత్రికా స్వేచ్ఛకు సంకెళ్లు వేయవద్దు

### యర్రగొండపాలెం విలేకరుల ఆగ్రహం

ఎర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభమైన పత్రికా స్వేచ్ఛను అణగదొక్కడానికి ప్రభుత్వాలు ప్రయత్నించడం తగదని యర్రగొండపాలెం నియోజకవర్గ విలేకరులు మండిపడ్డారు. వాస్తవ సంఘటనల ఆధారంగా కథనాలను ప్రచురించిన సంపాదకులపై పోలీసు వేధింపులు జరగడం విచారకరమని వారు తెలిపారు.శుక్రవారం వై.పాలెం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద విలేకరులు ప్రత్యేక నిరసన కార్యక్రమం నిర్వహించారు. చేతులకు తాళ్లతో సంకెళ్లు వేసుకుని, నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం నుండి మండల తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా నినాదాలు చేస్తూ వెళ్లారు. తరువాత డీ.టీ. విజయభాస్కర్‌కు వినతిపత్రాన్ని అందజేసి, పత్రికా స్వేచ్ఛను కాపాడాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు హుందాతనంతో వ్యవహరించి, వాస్తవాల ఆధారంగా తీసుకున్న కథనాలను సమీక్షించి స్పందించాలని విలేకరులు కోరారు.

## దీపావళి మందులు విక్రయానికి అనుమతులు తప్పనిసరి: ఎస్ఐ

నాగులుప్పలపాడు, మేజర్ న్యూస్ : దీపావళి పండుగ సందర్భంగా ఉప్పుగుండూరు గ్రామంలో క్రాకర్స్ షాపు నిర్వాహకులతో ఉప్పుగుండూరు లో శుక్రవారం యస్.ఐ. షేక్ రజియా సుల్తానా బేగం కాకర్స్ అమ్మకాలకు సంబంధించి తీసుకోవలసిన అనుమతులు మరియు పాటించాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. అదేవిధంగా సంబంధిత అధికారుల వద్ద నుండి అనుమతులు లేకుండా, తగిన జాగ్రత్తలు తీసుకోకుండా క్రాకర్స్ అమ్మినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కలెక్టర్ రాజాబాబును కలిసిన జిల్లా ఎంపిడివో అసోసియేషన్ సభ్యులు




ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ పి. రాజాబాబును శుక్రవారం నూతనంగా ఏర్పాటైన ప్రకాశం జిల్లా ఎంపిడివో అసోసియేషన్ సభ్యులు కలిశారు. కలెక్టర్ ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈసందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులకు కలెక్టర్ అభినందనలు తెలియజేశారు. అనంతరం జేసి గోపాలకృష్ణ, జెడ్పీ సిఈవోను మర్యాదపూర్వంగా కలిశారు. కలిసిన వారిలో అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ బి. రామాంజనేయులు, జనరల్‌సెక్రటరీ డా.పి.సుజాత, కార్యవర్గసభ్యులు ఉన్నారు.

## శిథిలావస్థలో ఉన్న పాఠశాలను పరిశీలించిన అధికారులు



పంగులూరు, మేజర్ న్యూస్: మండలంలోని చందలూరు ప్రాథమిక పాఠశాలను సమగ్ర శిక్ష అధికారులు ఏపీ సి నాగిరెడ్డి, ఈ ఈ నాగజ్యోతి పరిశీలించారు. పాఠశాలలోని రెండు తరగతి గదులు పూర్తిగా శిథిలావస్థలో ఉన్నాయని, వాటి నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని పంగులూరు ఎంఈఓ వీరాంజనేయులు కోరారు. పాఠశాలను పరిశీలించిన అధికారులు త్వరలోనే గదుల నిర్మాణానికి అనుమతి మంజూరు చేస్తామని తెలిపారు. ప్రభుత్వం విద్యార్థుల అభ్యున్నతి కోసం ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వీరాంజనేయులు, ఉపాధ్యాయులు శ్రీధర్, గ్రామస్తులు పాల్గొన్నారు.




## వివాహ వేడుకలో ఎమ్మెల్యే దామచర్ల, షేక్ రియాజ్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని బచ్చల బాలయ్య ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం జరిగిన అత్యాల వినోద్ కుమార్తె వివాహ వేడుకలో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్‌రావుతో పాటు ఒడా ఛైర్మన్, ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్‌లు పాల్గొన్నారు. ముందుగా అతిథులకు నిర్వాహకులు సాదర స్వాగతం పలికారు. అనంతరం నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట ఒంగోలు వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ వెంకట్రావు, టీడీపి నేతలు మదన్, తదితరులు పాల్గొన్నారు.

## 'సూర్య' కథనానికి స్పందించిన ఆర్టీసీ అధికారులు

- విద్యార్థుల సౌకర్యార్థం బస్సు సమయాల్లో మార్పు
- వీరభద్రాపురం పాఠశాల వద్దకు 4:50కు బస్సు రాక
- ఆనందంతో ఉత్సాహంగా బస్సు ఎక్కిన విద్యార్థులు




పామూరు, మేజర్‌న్యూస్: విద్యార్థుల సౌకర్యార్థం బస్సు సమయాల్లో ఆర్టీసీ అధికారులు మార్పు చేశారు. సమయానికి బస్సు రాక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్న కథనాన్ని శుక్రవారం సూర్య దినపత్రికలో ప్రచురితమైంది. కనిగిరి ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకొని వీరభద్రాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్దకు సాయంత్రం 4:50 కు బస్సు వచ్చేలా సర్వీస్ సమయాన్ని మార్చారు. దాంతో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆనందంతో ఉప్పొంగి పోయారు. పాఠశాల సమయాలకు అనుగుణంగా బస్సు నడవడం విద్యార్థుల భద్రతకు, చదువుకు ఎంతో మేలు చేస్తుందని తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు. విద్యార్థుల సౌకర్యార్థం బస్సు సమయానికి రావడంతో విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ఆర్టీసీ అధికారులకు అభినందనలు తెలిపారు.

## బాణాసంచా నిల్వ, తయారీ కేంద్రాలపై పోలీసులు ఆకస్మిక తనిఖీలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : రానున్న దీపావళి పండుగ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా బాణసంచా తయారీ, నిల్వ గోడౌన్లు, విక్రయ కేంద్రాలపై జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పండుగ సందర్భంగా ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, బాణసంచా వ్యాపారులు, తయారీదారులు తప్పనిసరిగా ప్రభుత్వ నియమ నిబంధనలను, అగ్నిమాపక (ఫైర్ సేఫ్టీ) ప్రమాణాలను పాటించాలన్నారు. ఏమాత్రం నిబంధనలు ఉల్లంఘించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ఫైర్ క్రాకర్స్ షాపులు, గోడౌన్లలో అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు ఉపయోగించడానికి తగినన్ని ఫైర్ ఎక్స్టింగ్విషర్లు (అగ్నిమాపక పరికరాలు), నీరు, ఇసుక వంటి సామాగ్రిని సిద్ధంగా ఉంచుకున్నారా లేదా అని పరిశీలించారు. పరికరాలు పని చేస్తున్నాయా లేదా అని కూడా తనిఖీ చేశారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని షాపులు, గోడౌన్లు, తయారీ కేంద్రాలు మరియు విక్రయ కేంద్రాలలో ఈ స్పెషల్ డ్రైవ్ కొనసాగిందని, ఈ తనిఖీలు పండుగ పూర్తయ్యే వరకు కొనసాగుతాయని జిల్లా పోలీసులు తెలియజేశారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# తహసిల్దార్లకు ఎస్సీ, ఎస్టీ యాక్ట్‌పై వర్క్‌షాప్ పెట్టాలి

## కలెక్టరేట్లో పెండింగ్ ఫైళ్లను క్లియర్ చెయ్యాలి

## డిఆర్వో ఓబులేసుతో దళిత నేత నీలం నాగేంద్రరావు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎస్సీ, ఎస్టీ కేసుల్లో రిపోర్టులు పంపని తహశీల్దార్లపై విక్టిమైజేషన్ ఎట్ ది హ్యాండ్సఫ్ పబ్లిక్ సర్వెంట్ సెక్షన్ 7(2) ఎస్సీ ఎస్టీ యాక్ట్ కింద కేసులు నమోదు చెయ్యాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డీఆర్ఓ ఓబులేసును డిమాండ్ చేశారు. శుక్రవారం నాగేంద్ర డీఆర్ఓను ఆయన చాంబర్లో కలిసి, ఎస్సీ ఎస్టీ యాక్ట్ కేసుల పెండింగ్ ఫైళ్ళ క్లియరెన్స్ గురించి చర్చించారు. జిల్లాలోని మెజారిటీ తహశీల్దార్లు ఎస్సీ ఎస్టీల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ తహసిల్దార్లకు ఎస్సీ ఎస్టీలకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వడం ఇష్టం లేదన్నారు. కలెక్టరేట్ నుంచి రిపోర్టులు పంపాలని అనేక రిమైండర్లు వస్తున్నా, వీళ్ళు స్పందించరన్నారు. ఉద్దేశపూర్వక కాలయాపన వల్ల పెన్షన్లు రాక సంవత్సరాల తరబడి జీవనోపాధికి ఇబ్బంది ఎదురవుతున్నదన్నారు. ఉద్యోగాల మంజూరులో జాప్యం కారణంగా సీనియార్టీ పోతున్నదన్నారు. కలెక్టరేట్ అధికారులు అడిగిన సమాచారం మాత్రమే ఇవ్వాల్సిన తహసీల్దార్లు, సొంత కవిత్వం జోడించి, ఎస్సీ ఎస్టీల మీద వారికున్న వివక్షను నివేదికల రూపంలో చూపిస్తున్నారన్నారు. పందిటి ప్రతాప్ హత్య కేసులో హతుడి కుమారుడు రాజ్ కుమార్‌కు ఉద్యోగం ఇచ్చే క్రమంలో, గిద్దలూరు తహసిల్దారు సుప్రీం కోర్టు తీర్పులు తిరగేస్తా, మూడు నెలల నుంచి రిపోర్ట్ పంపలేదన్నారు. తల్లిదండ్రులు ఇద్దరు మరణించి అనాధలైన రాజ్ కుమార్, అతని సోదరి మానస నివసించేందుకు కనీసం ఇంటి స్థలం కూడా లేక, వారు తమ తల్లి శవాన్ని అంబులెన్స్ లో పెట్టుకొని అంత్యక్రియలు చేసుకోవడం పట్ల అధికారులు సిగ్గుపడాలన్నారు. తూమాటి చెన్నమ్మ హత్య కేసులో మార్కాపురం సబ్ కలెక్టర్ నుండి ఇంకా రిపోర్ట్ రాలేదన్నారు. పొనుగోటి కావేరి బలవన్మరణం కేసులో పెన్షన్ ఫైలు కలెక్టరేట్‌లో పెండింగ్ లో ఉందన్నారు. మొలతోటి వెంకటరావు హత్య కేసులో నాగులుప్పలపాడు తహసిల్దార్ రిపోర్టు పంపేదానికి ఏడాది టైం తీసుకున్నారన్నారు. పాలెపోగు సరస్వతికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. స్పందించిన డీఆర్ఓ ఓబులేసు ఈ 5 కేసుల ఫైళ్ళు సర్క్యులేట్ చేయాల్సిందిగా, మెజిస్టీరియల్ సెక్షన్ సూపరింటెంట్‌ను ఆదేశించారు.



## పవన్ గోపికృష్ణను అభినందించిన సిఎం

### సీఎం నుండి ప్రశంసాపత్రం అందుకున్న గోపికృష్ణ

### మంత్రి లోకేష్ ప్రశంసలు

పంగులూరు, మేజర్ న్యూస్: జీఎస్టీ సేవింగ్ అంశంపై అత్యుత్తమ ప్రతిభ కనబరిచి,ప్రధాని నరేంద్ర మోడీతో ముఖాముఖి కి అరుదైన అవకాశం పొందిన కొండ మంజులూరు హై స్కూల్ విద్యార్థి చాతారాజుపల్లి పవన్ గోపికృష్ణను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అభినందించారు. బొల్లాపల్లికి చెందిన పవన్ గోపికృష్ణ పంగులూరు మండలం కొండ మంజులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యను అభ్యసిస్తూ, జిఎస్టి సేవింగ్స్ అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలో అద్భుత ప్రతిభ కనబరిచాడు. గురువారం శ్రీశైలంలో ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. దీంతో గోపికృష్ణను ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందిస్తూ ప్రశంసపత్రాన్ని అందజేశారు. భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థుల అభివృద్ధికి ప్రోత్సాహం అందిస్తున్న పాఠశాల హెచ్ఎంఐ అనిత, ఉపాధ్యాయులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల విద్యార్థి గోపికృష్ణ పలువురు ప్రముఖుల మన్ననలు పొందడం పట్ల పాఠశాల హెచ్ఎం ఐ అనిత ఆనందం వ్యక్తం చేశారు.

## బీసీ రక్షణ చట్టం వెంటనే అమలు చేయాలి

### బీసీ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్



చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని డాక్టర్ కరేటి. వెంకటేశ్వర్లు ప్రాంగణంలో శుక్రవారం బీసీ సంఘం ఐక్యవేదిక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా మాజీ మున్సిపల్ చైర్మన్ కౌత్రపు.రాఘవరావు మరో మాజీ మున్సిపల్ చైర్మన్ చల్లా.అంకులు విచ్చేసి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల హామీ మేరకు బీసీ రక్షణ చట్టం కూటమి ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని సమావేశం ఉద్దేశించి కోరారు. అలాగే స్థానిక సంస్థల్లో బీసీ జనాభా దామాషా ప్రకారం గతంలో 23% నుంచి దాదాపు 50% పెంచాలని రౌండ్ టేబుల్ బీసీ సంఘాలు సంయుక్తంగా కోరడం జరిగింది. కార్యక్రమానికి పిన్నిక.శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈకార్యక్రమంలో కరేటి మోహన్‌కుమార్, బత్తుల మల్లికార్జునరావు, పసుపులేటి వెంకట్రావు, పోతుల. పెద్దవీరనారాయణ,జెఏసి అధ్యక్షులు బండ్ల కొండలు,బీసీ నాయకులు మర్రి లక్ష్మీనారాయణ దగ్గు సిద్దయ్య, ఖాదర్బాషా, కోట. రాములుదోమల పుల్లయ్య, కోదాటి ఆంజనేయులు, పరాల శ్రీను, దొంతు సోమయ్య, రాచర్ల అనంతు, తోకల.వెంకట్రావు, పోకూరి.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. రౌండ్ టేబుల్ సమావేశము నకు ముందు మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ లకు జోహార్లు చెప్పి నివాళులర్పించారు.

## వైసిపి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ



అద్దంకి మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం అద్దంకి పట్టణంలో ఐదవ వార్డులో శుక్రవారం రాత్రి జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్ పాల్గొన్నారు. ఉదయం 3,4,6 వార్డులలో పట్టణ పార్టీ అధ్యక్షుడు కాకాని రాధాకృష్ణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ విభాగాల నేతలు పాల్గొన్నారు.



## షాపింగ్ సందడిని వినియోగించుకోవాలి

**మొదటి పేజీ తరువాయి** చేయడం జరిగిందని ఆయన చెప్పారు. బాపట్ల షాపింగ్ సందడి శనివారం, ఆదివారం రెండు రోజుల పాటు ఉంటుందని ప్రజలు ఈ అవకాశాన్ని వినియో గించుకోవాలని ఆయన చెప్పారు. బాపట్ల షాపింగ్ సందడేలో ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపుతో పాటు వస్తువుల కొనుగోలుపై డిస్కౌంట్‌లను కూడా యాజమాన్యం ఇస్తుందని ఆయన సందర్భంగా చెప్పారు. బాపట్ల షాపింగ్ సందడిలో ఇప్పటికే రైతులు ట్రాక్టర్లను మరికొంతమంది కార్లను కొనుగోలు చేశారని ప్రజలు కూడా నిత్యవసర వస్తువులు కొనుగోలు చేస్తున్నారని ఆయన సందర్భంగా చెప్పారు. బాపట్ల షాపింగ్ సందడి వల్ల జిల్లాకు దీపావళి మూడు రోజులు ముందే వచ్చినట్లుగా ఉన్నదని చెప్పారు. బాపట్ల జిల్లా కేంద్రంలో ఆదివారం హ్యాపీ సండే కార్యక్రమాన్ని నిర్వహించడానికి అనుకూల సభ వేదిక ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు. ప్రజలందరూ కూడా ఆదివారం హ్యాపీ సండే కార్యక్రమంలో పాల్గొని ఆనందంగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా బాపట్ల షాపింగ్ సందడిలో వస్తువులను జిల్లా కలెక్టర్ కొనుగోలు చేశారు. బాపట్ల షాపింగ్ సందడిలో సాంస్కృతి కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. సాంస్కృతి కార్యక్రమాల్లో పాల్గొన్న కళాకారులకు జిల్లా కలెక్టర్ మెమొంటోలు బహుకరించి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి విజయమ్మ, సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగిరెడ్డి, స్టేట్ టాక్స్ డిప్యూటీ కమిషనర్ మురళీకృష్ణ, అసిస్టెంట్ కమిషనర్ గ్లోరీకుమారి, సిబ్బంది సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ బాధ్యతను మరవొద్దు

**మొదటి పేజీ తరువాయి** నైపుణ్య అభివృద్ధి పెంపు, జీవనోపాధి కల్పన వంటి అంశాలపై దృష్టి సారించాల్సి ఉంటుందన్నారు. కలెక్టర్ స్పందిస్తూ ఎంపీడీవోలు అంటేనే మండల స్థాయిలో అభివృద్ధి పనుల పర్యవేక్షణ అధికారులు. మీ ప్రధాన విధిపైన దృష్టి సారించకుండా ఏం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సమన్వయం చేస్తూ అభివృద్ధి పనులను వేగవంతం చేయండి. ఎస్సీ ప్రజలు మెజారిటీ ఉన్న గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులను ఉపయోగించకుండా నిర్లక్ష్యం వహిస్తే విధుల నుండి సస్పెండ్ చేయాల్సి వస్తుందని చెప్పారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో చిరంజీవి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఈ బాలశంకరరావు, డిఆర్‌డిఏ పిడి నారాయణ, డీఈవో కిరణ్‌కుమార్, డిఎంహెచ్వో వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ ఎస్.ఈ వరలక్ష్మి, ఏపీ సీపీడీసీఎల్ ఎస్ఈ వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఎస్.ఈ అశోక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ముల్లా వారి వివాహ వేడుకల్లో జంకె



పొదిలి, మేజర్ న్యూస్: ముల్లా జిందేషా, యాస్మిన్ ల ప్రథమ కుమారుడు ముల్లా జిందా బాషా, నఫీజ్‌ల విందు కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు పార్లమెంట్ పరిశీలకులు, మాజీ శాసనసభ్యులు జంకె వెంకటరెడ్డి,మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, నగర పంచాయతీ అధ్యక్షులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు జి శ్రీనివాసులు, మండల పార్టీ అధ్యక్షులు గుజ్జుల సంజీవరెడ్డి,జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి, మాజీ వార్డు సభ్యులు ముల్లా ఖాదర్ బాషా, ఉద్యోగ సంఘం నాయకులు ముల్లా జిందా బాషా ఉన్నారు.

## కెఎస్ఎస్ సభ్యులు పార్టీ బలోపేతానికి పాటుపడాలి

### - పట్టణ అధ్యక్షులు ఫిరోజ్ -

కనిగిరి, మేజర్‌న్యూస్: కుటుంబ సాధికార సారధులు టీడీపి బలోపేతానికి పాటుపడాలని పట్టణ టిడిపి అధ్యక్షులు షేక్ ఫిరోజ్ అన్నారు. ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి ఆదేశాల మేరకు 2వ వార్డు కెఎస్ సభ్యులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా పట్టణ అధ్యక్షులు షేక్ ఫిరోజ్ మాట్లాడుతూ వార్డుల్లోని సమస్యలను తెలుసుకొని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి అందేలా చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ కెఎస్ఎస్ ఇంచార్జ్ షేక్ షరీఫ్, ఐటీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ జంషీర్ అహమద్, క్లస్టర్ ఇంచార్జ్ బుల్లా బాల బాబు, తెలుగు యువత అధ్యక్షులు అచ్చాల రవి, 2వ వార్డు ఇంచార్జ్ శేఖర్, వార్డు కెఎస్ఎస్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్‌తో పర్యావరణంకు ముంపు

కర్లపాలెం, మేజర్‌న్యూస్:ప్లాస్టిక్ వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బ తింటుందని దీని వల్ల మనుషులు, జీవులకు కూడా నష్టమేనని ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు అన్నారు. కర్లపాలెం మండల పరిషత్ కార్యాలయంలో కర్లపాలెం మండలంలోని గ్రామ యాణిమేటర్లుకు గ్రామాల సుస్థిరాభివృద్ధిలో బాగంగా గ్రీన్ అండ్ గ్రీన్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ ఐనంపూడి శ్రీనివాసరావు, ఏఓ రజని,మండల సమైక్య అధ్యక్షులు ధనలక్ష్మి ,రాఘవ రిసోర్స్ పర్సన్స్ అట్ల మురళీకృష్ణారెడ్డి, పావని తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబంకు సాయం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: సమాజం సుఖ సంతోషాలు,ఆనందంగా ఉండాలంటే ప్రతి ఒక్కరు సేవా భావం కలిగి ఉండాలని అబ్దుల్ కలాం ఫౌండేషన్ ప్రెసిడెంట్ ,గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష అన్నారు.కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కర్లపాలెం పాతురులోని ఒక నిరు పేద మహిళకు 10 కేజీలు బియ్యం అందజేశారు.ఈ సందర్భంగా పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం ,నిత్యావసర సరుకులు ,దుప్పట్లు ,అనారోగ్యంగాఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి ఆయుబ్, పఠాన్ కరిముల్లా, షేక్ బాష,బహదూర్ బాష ,రియాజ్ బేగ్ ,షేక్ హబీబ్, షేక్ ఉస్మాన్ పాల్గొన్నారు,

# ఆరోగ్య వ్యవస్థ బలోపేతానికి కృషి చేయాలి: కలెక్టర్

**సూర్య ప్రతినిధి బాపట్ల**



ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. పి ఎం ఎస్ ఎం ఎ అమలు తీరుపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. గర్భిణులకు ప్రతినెల తొమ్మిదో తేదీన వైద్య పరీక్షలు విధిగా నిర్వహించాలని కలెక్టర్ చెప్పారు. నవ సమాజ నిర్మాణం కొరకు కేంద్ర ప్రభుత్వం ఈ ప్రక్రియను చేపట్టిందన్నారు. గర్భిణీల సమస్యలన్నీ పరిష్కరించడానికి ప్రభుత్వం నూతన విధానాన్ని ప్రవేశపెట్టిందన్నారు. గర్భిణు లకు బిపి, షుగర్, టీబీ, హెచ్ఐవి, హెపటైటిస్ బి పరీక్షలు నిర్వహించాలన్నారు. బాపట్ల జిల్లాలో ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేయడం ముఖ్య ఉద్దేశం అన్నారు. అందులో భాగంగా గర్భిణులందరికీ నాణ్యమైన వైద్యం అందించాలన్నారు. ఓజిటిటిపి పరీక్షలు చేయాలన్నారు. అల్ట్రా సౌండ్స్ యంత్రాలు ప్రతి మండలంలో ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి స్పెషలిస్ట్ డాక్టర్లను అనుసంధానిం చాలన్నారు. ప్రతి నెలకు ఒకసారి పి హెచ్ సి, సి హెచ్ సి లో స్వచ్ఛందంగా వైద్య సేవలు అందించే వారిని ఆహ్వానించాలన్నారు. సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు గర్భిణీలకు అందాలని ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్.విజయమ్మ, ఏపీ వివిపి డా.పద్మావతి, మహిళ శిశు సంక్షేమ శాఖ పిడి రాధా మాధవి, డిపిహెచ్ఎన్ఓ సుగుణ, ఎన్.హెచ్.ఎం. ప్రేమపావని, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఆదివారం పాకల సముద్ర తీరానికి ప్రత్యేక బస్సులు



కనిగిరి, మేజర్‌న్యూస్: కార్తీక మాసం సందర్భంగా ప్రకాశం జిల్లా ప్రజా రవాణా శాఖ అధికారి ఆదేశాల మేరకు ప్రజల సౌకర్యార్థం కనిగిరి నుండి పాకల సముద్ర తీరానికి అక్టోబర్ 19,26 తేదీలలో నవంబర్ 2,9,16 తేదీలలో కనిగిరి నుండి పాకలకు ప్రత్యేక బస్సులు నడుపుతునట్లు కనిగిరి ఆర్.టి.సి డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగం తెలిపారు. బస్సులు ప్రతీ ఆదివారం ఉదయం 7:15, 8:15 గంటలకు మధ్యాహ్నం 12:15, 13:15 గంటలకు కనిగిరి బస్టాండ్ నుంచి బయలుదేరి కందుకూరు మీదగా పాకల చేరునని తెలిపారు. కనిగిరి నుండి పాకలకు చార్జి రూ 80 మాత్రమే అని తెలిపారు. ఈ బస్సులలో స్త్రీ శక్తి పథకం అమలులో ఉంటుందని మహిళలు సద్వినియోగం చేసుకోవచ్చునని ఆమె తెలిపారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితమని ఆర్టిసి సేవలను ఉపయోగించుకోవాలని కోరారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేత



రేపల్లె, మేజర్‌న్యూస్: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయ్ పై బూటు విసరడాని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అదేశాలు మేరకు శుక్రవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి ఆర్ గొవాయి మీద జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ దాడి చేసినటువంటి వారి వెనకాల ఎంతటి పెద్దవారు ఉన్న దోషుల్ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జ్ ఆలూరు భిక్షాలు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కిషోర్ మాదిగ, ఎం ఎస్ పి జిల్లా నాయకులు భాస్కర్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బేతపూడి వెంకటేశ్వరరావు వేమూరు నియోజకవర్గ అధ్యక్షులు నాగేశ్వరరావు మాదిగ రేపల్లె నియోజకవర్గ సీనియర్ నాయకులు రవీందర్ మాదిగ రేపల్లె మండల ఇంచార్జ్ సృజన్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యవర్గ సభ్యులు గోపి మాదిగ నగరం మండల అధ్యక్షులు బాబురావు మాదిగ వివిధ గ్రామాల నుండి నూతన కమిటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపికి రథసారధులు కెఎస్ఎస్ సభ్యులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: గ్రామస్థాయిలో టిడిపి అభివృద్ధికి కృషిచేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని టిడిపి జనసేన బిజెపి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో రథసారథులు టిడిపి కుటుంబ సాధికార సభ్యులు అని మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరిరమేష్, ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, పలువురు నాయకులు అన్నారు. కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అదేశాల మేరకు శుక్రవారం మండలంలోని వెంగన గుంట, పెదగోగులపల్లె, కె.అగ్రహారం పంచా యతీలో కెఎస్ఎస్ సభ్యుల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడు తూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన 15నెలల కాలంలో రాష్ట్రప్రజలకు సూపర్ సిక్స్ పథకాలైన తల్లికివందనం, అన్నదాత సుఖీభవ, మెగా డియస్సీ, మహిళలకు ఉచిత బస్సుప్ర యాణం, ఉచిత ఇసుక విధానం తదితర పథకా లను అన్ని వర్గాల ప్రజలకు అమలు చేసి ప్రజాసంక్షేమానికి కృషిచేస్తున్నట్లు అదేవిధంగా రాష్ట్రాభివృద్ధి, ప్రజాసంక్షేమానికి కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషిని కెఎస్ఎస్ సభ్యులు తమ పరిధిలో 60మంది ఓటర్లకు తెలియజేసి టిడిపికి గ్రామాలను కంచుకోటలు గా తీర్చిది ద్దాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, పును గుపాటి రవికుమార్, పాల కొల్లు వెంకటరెడ్డి, ఏ.రామ కృష్ణంరా , బోయళ్ల నారాయణ, కె.వెం కట కొండయ్య, పోకల మా ల్యాద్రి, బత్తుల వెం కటాద్రి, దాసరి మల్లికార్జున, సంగిశెట్టి వెంక టేశ్వర్లు, రేనాటి వెంకటేశ్వర్లు, పోకల మాలకొం డయ్య, కె.సత్యం, జి.చెన్నయ్య, కె.మహబూబ్ బాషా, మన్నేపల్లి మహేంద్ర, డి.నాగరాజు, రుసుం షాన్, షేక్ రజ్జాబ్, శ్రీరాములు, ఆదినా రాయణ, వై.సుబ్బయ్య, కె.యేసు, ఓంశివయ్య, తిరపతయ్య, ఆయా గ్రామాల టిడిపి అభిమా నులు, కెఎస్ఎస్ సారథులు పాల్గొన్నారు.



## పిఎం జెజె బి.వై.ఇన్సూరెన్స్ చెక్కు పంపిణీ

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బొద్దుకూరపాడు ఎపిజిబి బ్యాంక్ మేనేజర్ బి.నారాయణ ఇన్సూరెన్స్ చెక్‌ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దర్శి మండలం కొర్లమడుగు గ్రామానికి చెందిన చాగంరెడి అంజమ్మ (సాధారణ మరణం)గా చనిపోవడం జరిగింది. పిఎం జెజెబివై ఇన్స్యూరెన్స్ రూ.436లు ప్రీమియం కట్టినందువలన, నామిని అయిన ఈమె భర్త వెంకటేశ్వర్లుకు 2 లక్షల ఇన్స్యూరెన్స్ అమౌంట్ చెక్కును అందజేయడం జరిగిందని మేనేజర్ తెలిపారు. సహకరించిన ఎస్.ఎస్.టి, సిఎఫ్ఎల్ ప్రాజెక్టు డైరెక్టర్ వి.ఆంజనేయులు, ప్రాజెక్టు మేనేజర్ వి.అశోక్ కుమార్, స్టేట్ కో ఆర్డినేటర్ అశోక్, డిస్టిక్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్, కౌన్సిలర్లు జి.మరియదాసు, డి.అనిల్, ఎ.శ్రీనులకు లబ్ధిదారుడు ధన్యవాదాలు తెలిపారు.

## అనుమతులు లేకుండా దీపావళి మందులు విక్రయిస్తే కఠిన చర్యలు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఒంగోలు రూరల్ పోలీస్ సర్కిల్ పరిధిలో సంతనూతలపాడు, మద్దిపాడు, నాగులుప్పలపాడు మండలాల పరిధిలలో ప్రభుత్వ అనుమతి లేకుండా దీపావళి మందు సామాగ్రి వ్యాపారస్తులు విక్రయిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకో నున్నట్టు ఒంగోలు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్.శ్రీకాంత్ బాబు శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో హెచ్చరించారు. ముఖ్యంగా దీపావళి మందు సామాగ్రి అమ్మే వ్యాపారస్తులు తాత్కాలిక లైసెన్సును తప్పనిసరిగా పొందాలన్నారు. లైసెన్సు లేకుండా దీపావళి సామాగ్రిని విక్రయిస్తే ఆయా ముందు గుండు సామగ్రిని స్వాధీనం చేసుకొని వారి మీద చట్టపరమైన చర్యలతో పాటు క్రిమినల్ కేసులు పెట్ట నున్నట్టు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ బాబు హెచ్చరించారు. తాత్కాలిక పరి మిషన్ లేకుండా దీపావళి సామాగ్రిని వ్యాపారస్తులు విక్రయిస్తున్నట్టు తెలిస్తే తగు సమాచారాన్ని పోలీస్ శాఖకు తెలియజేయాలని ఆయన ప్రజలను కోరారు. వారి వివరాలు గోప్యంగా ఉంచబడ తాయని ఆయన తెలిపారు. వివరాలకు ఆయా మండలాల సంబంధించి ఒంగోలు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ బాబు మొబైల్ నెంబర్ 9121102130, సంతనూతలపాడు సబ్ ఇన్స్పెక్టర్ అజయ్ బాబు 9121102132, మద్దిపాడు సబ్ ఇన్స్పెక్టర్ వెంకట సైదులు 9121102133, నాగులుప్పలపాడు సబ్ ఇన్స్పెక్టర్ రజియా సుల్తాన్ 9121102134, మొబైల్ నెంబర్లకు సమాచారం అందించాలన్నారు.



## సీనియర్ జడ్జిలతో విచారణ చేయించాలి

కొల్లూరు, మేజర్‌న్యూస్: సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి ఆర్ గవాయ్ మీద దాడి చేసిన వ్యక్తి పై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని వేమూరు నియోజకవర్గ ఎంఆర్పిఎస్ ఇంచార్జ్ ఎం నాగేశ్వరావు అన్నారు. శుక్రవారం కొల్లూరు తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బందికి వినతి పత్రాన్ని అందజేసి మాట్లాడారు. ఈ దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించి వారికి కూడా శిక్షలు పడేలా చేయాలన్నారు. స్వతంత్ర దర్యాప్తు చేయాలని అందు కోసం సుప్రీంకోర్టులో ప్రజాస్వామ్యవాదులుగా గుర్తించబడ్డ సీనియర్ జడ్జిలతో విచారణ చేయించాలన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలన్నారు. డిమాండ్లను తక్షణమే పరిగణలో తీసుకుని తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. కటికల కళాకరరావు, బేతపూడి భాస్కరరావు, కిషోర్ బాబు యాజలి గోపి, కొల్లూరు మండల బిసి నాయకులు మహేష్, అనపర్తి నాగరాజు, మోషే, ఎం పూర్ణ తదితరులు పాల్గొన్నారు.



## రామకృష్ణాపురంలో కోటి సంతకాలు సేకరణ

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల మండలం రామకృష్ణాపురం పంచాయతీ పరిధిలో కూటమి ప్రభుత్వం, ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణను నిరసిస్తూ ప్రజా ఉద్యమ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోటి సంతకాల కార్యక్రమంలో భాగంగా రచ్చ బండ కార్యక్రమం రామకృష్ణాపురం క్యాంపు కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా చీరాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కరణం వెంకటేష్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ రామకృష్ణాపురం పంచాయతీ పరిధిలోని ప్రజలు తో కోటి సంతకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి చీరాల నియోజకవర్గ పరిశీలకులు మోదుగుల బసవ పున్నారెడ్డి గారు, చీరాల మండల పరిధిలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, నాయకులు,అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రకృతి వ్యవసాయం ఎంతో మేలు

రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రకతి వ్యవసాయాన్ని సమాజానికి ఎంతో మేలు చేస్తుందని రేపల్లె మండలం పకృతి వ్యవసాయ ఇంచార్జ్ వినయ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని కారుమూరు గ్రామంలో పకృతి వ్యవసాయ కషాయాల ఇన్పుట్ షాప్ నందు రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. లద్దె పురుగు కాయ తొలుచు ,పురుగు కాండం తోలుచు పురుగు, ఆకు చుట్టుపరుగు, రబ్బర్ పురుగు అన్ని రకాల పురుగులకు నివారణగా కషాయాన్ని ఎలా తయారు చేయాలో రైతులకు వివరించారు. అలాగే దశపర్ని కషాయం తయారు చేసి రైతులకు చూపించారు. ఈ సందర్భంగా వినయ్ కుమార్ మాట్లాడుతూప్రకృతిని ఆరాధిస్తూ, ప్రకృతిలో ఉండే పర్యావరణాన్ని పరిరక్షించు కుంటూ, సేంద్రీయ ప్రకృతి పద్ధతుల ద్వారా మానవుడు తన మనుగడకు కావలసిన ఆరోగ్య కరమైన ఆహార ఉత్పత్తులను సాధించాలన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు ప్రకృతి వ్యవసాయ ఐ సి ఆర్ పి లు వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి ,రమేష్ సామ్రాజ్యం లీడ్ ఫార్మర్లు పాల్గొన్నారు.

## పరిపాలన అధికారిగా వై.లవ కుమార్



పిట్టలవానిపాలెం మేజర్‌న్యూస్: మండలంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో పరిపాలన అధికారిగా బాధ్యతలు చేపట్టిన వై. లవ కుమార్ గతంలో బాపట్ల పంచాయతీరాజ్ సబ్ డివిజన్లో చేస్తూ ప్రమోషన్ పై వచ్చినట్లు తెలిపారు. గతంలో ఇక్కడ పనిచేసినటువంటి పరిపాలన అధికారి మధుసూదన్ రెడ్డి అమర్తలూరు వెళ్లారు.వై లవ కుమార్ కు ఆఫీస్ సిబ్బంది పలువురు అభినందనలు తెలిపారు.





## గృహ, పట్టణ వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఎంపి మాగుంట

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఢిల్లీలోని పార్లమెంట్ అనుబంధ భవనం మెయిన్ కమిటీ రూంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు, గృహ, పట్టణ వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మాగుంట శ్రీనివాసులురెడ్డి కమిటీ సభ్యులతో కలసి శుక్రవారం ఉదయం 'పట్టణ ప్రాంతాలలో జనగణన ప్రమాణాలు నిర్వచించడం' విషయంపై గృహ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధులతో చర్చలు జరిపారు. తదుపరి సాయత్రం 2 గంటల నుంచి గృహ, పట్టణ సంబందిత సంస్థల ప్రతినిధులతో జరిపిన సమావేశంలో 'ఢిల్లీ పట్టణంలో ప్రభుత్వ భూములు కేటాయింపు' విషయంపై చర్చలు జరిపారు. ఈ సమావేశంలో ప్రతినిధులు చేసిన చూచనలను కోరిన అంశాలను సంబంధిత శాఖలకు సిఫార్సు చేసి, వాటిని అమలయ్యేటట్లుగా చూస్తానని వారితో మాగుంట శ్రీనివాసులురెడ్డి తెలియజేశారు.





# తీర ప్రాంతంలో పటిష్టమైన భద్రత: ఎస్పీ

### బీచ్‌లో ఈత వేయడం నిషేధం - మద్యం మత్తులో సముద్రంలోకి దిగడానికి వీలులేదు

### సూచించిన ప్రదేశాల్లో మాత్రమే స్నానాలు ఆచరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు

సూర్యప్రతినిధి, బాపట్ల

మద్యం సేవించి ఎవరూ కూడా సముద్రం లోకి దిగడానికి వీలులేదని, ఎవరైనా అతిక్రమిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ హెచ్చరించారు. శుక్రవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోని సమావేశ హాలులో బాపట్ల జిల్లా సముద్ర తీర ప్రాంతాల్లోని పోలీసు అధికారులతో ప్రత్యేకంగా సమీక్షా సమావేశం జిల్లా ఎస్పీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో బాపట్ల జిల్లా ప్రధానమైన పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. పిడుగురాళ్ల నుండి వాడరేవు వరకు నిర్మిస్తున్న 167ఏ జాతీయ రహదారి పనులు త్వరలోనే పూర్తికానున్నాయని తెలిపారు. ఆ రహదారి అందుబాటులోకి వస్తే తెలంగాణ రాష్ట్రం నుండి ఎక్కువ సంఖ్యలో పర్యాటకులు వాడరేవు, రామాపురం బీచ్ తదితర సముద్రతీరాలకు వచ్చే అవకాశం ఉందన్నారు. యత్రికులు వీటిని కట్టడి చేయడానికి పోలీస్ శాఖ సూచించిన ప్రదేశాల్లోనే యాత్రికులు స్నానాలు ఆచరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మద్యం సేవించి ఎవరు సముద్రంలోకి దిగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సముద్ర తీర ప్రాంతాల్లో డ్రోన్లతో నిఘా ఉంచి ఎప్పటికప్పుడు పరిస్థితులను గమనిస్తూ ఉండాలన్నారు. తీరం వెంట లైఫ్ జాకెట్లు, లైఫ్ బాయ్‌లతో గజఈతగాళ్ళు, మెరైన్, స్థానిక పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సముద్రంలో పడవల ద్వారా కూడా గస్తీ నిర్వహించాలన్నారు. ఎవరైనా యాత్రికులు ప్రమాదానికి గురైతే వారిని రక్షించే విధంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో రేపల్లె డిఎస్పీ ఏ. శ్రీనివాసరావు, బాపట్ల డిఎస్పీ జి.రామాంజనేయులు, చీరాల డిఎస్పీ ఎం.డి. మోయిన్, డిసిఆర్బి డిఎస్పీ బాల మురళీకృష్ణ, జిల్లా ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ జి.నారాయణ, రేపల్లె రూరల్ సిఐ పి. సురేష్ బాబు, బాపట్ల రూరల్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె.శ్రీనివాసరావు, చీరాల రూరల్ సీఐ శేషగిరిరావు, ఇంకొల్లు సిఐ వై. వి. రమణయ్య, నిజాంపట్నం, అడవులదీవి, చీరాల రూరల్, చిన్నగంజాం ఎస్సైలు పాల్గొన్నారు.

# ఈ ఖరీఫ్‌లో 15 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాలి

### ముందస్తు ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి - జిల్లా సంయుక్త కలెక్టర్ గోపాలకృష్ణ అధికారులకు ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలో ఈ ఖరీఫ్ సీజన్‌కు గానూ 15 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాలని లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని, ధాన్యం కొనుగోలుకు ఇప్పటి నుంచే అవసరమగు ముందస్తు ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో జాయింట్ కలెక్టర్ గోపాలక్రిష్ణ, జిల్లాలో ఖరీఫ్ సీజన్‌కు ధాన్యం కొనుగోళ్ల సంసిద్దతపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ సీజనులో రైతుల నుంచి 15 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణకు ప్రభుత్వం అనుమతించిందన్నారు. ఇందుకు గాను 25 మండలాల్లో 185 రైతు సేవా కేంద్రాల పరిధిలో మొత్తం 45 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. ధాన్యం సేకరణకు అవసరమైన రవాణా, హమాలీలు, గోనె సంచులను, తేమశాతం కొలిచే యంత్రాలను ముందుగా అందుబాటులో ఉంచుకోవాలని పేర్కొన్నారు. గత సీజనులో తలెత్తే సమస్యలు మరలా పునరావృతం



కాకుండా ఇప్పటి నుంచే పటిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ధాన్యం కొనుగోలుపై ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలను జారీచేసిందని, కావున పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ, పౌర సరఫరాలు, మార్క్ ఫెడ్, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి ఏ ఒక్క రైతుకీ ఎటువంటి సమస్య లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్‌రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి పద్మశ్రీ, పౌరసరఫరాల శాఖ డిఎం వరలక్ష్మి, మార్కెటింగ్ ఏడి వరలక్ష్మి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో మాతృ, శిశు మరణాలు అరికట్టాలి: కలెక్టర్

సూర్యప్రతినిధి, బాపట్ల

మాతృ, శిశు మరణాలు అరికట్టాలని వైద్యాధికారులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ సూచించారు. మాతృ, శిశు మరణాల నివారణ జిల్లా స్థాయి కమిటీ సమావేశం శుక్రవారం స్థానిక కలెక్టరేట్లో జరిగింది. కాన్పుల సమయంలో తల్లులు మృతి చెందకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. ప్రతి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం పరిధిలో క్షేత్రస్థాయిలో పనిచేసే వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. విధి నిర్వహణలో బాధ్యతగా వ్యవహరించాలన్నారు. అద్దంకి, వేటపాలెం మండలాలలో గడిచిన 10 నెలల్లో మూడు మాతృ మరణాలు సంభవించడంపై ఆయన సమీక్షించారు. ఓ సంఘటనపై వైద్యాధికారి, ఏఎన్ఎంలపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల ప్రాణాల బాధ్యత వైద్యాధికారులపై ఉందన్నారు. నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. మాతృ మరణాలు ఎలా తగ్గించగలమో.. అలా ప్రయత్నం చేస్తూ...శ్రద్ధగా పనిచేయాలన్నారు. గర్భిణీలకు గుండె సమస్య ఉన్నట్లు గుర్తిస్తే తక్షణమే గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి వారిని తరలించాలన్నారు. గర్భిణి మహిళలకు ఏడో నెల రాగానే గుండె పరీక్షలు తప్పనిసరిగా చేయాలన్నారు. గర్భిణీలకు ఇచ్చే ఎన్ సి బి కార్డులను వైద్యాధికారులు నిరంతరం పరిశీలించాలన్నారు. వైద్య రంగంలో ప్రజల ప్రాణాలు రక్షించడం కీలక బాధ్యత అని వివరించారు. సమర్థంగా పని చేయాలని సూచనలు చేశారు. డిఎంహెచ్‌వో డాక్టర్ ఎస్ విజయమ్మ, ఏపీ వివిపి పద్మావతి, డిపిహెచ్ఎన్ఓ సుగుణ, వైద్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, బీసీ సంక్షేమ హాస్టళ్లకు ప్రభుత్వ భవనం నిర్మించాలి

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: విద్యార్థులకు ఏర్పాటు చేసిన సంక్షేమ హాస్టల్లో సంక్షేమం ఎక్కడా కనిపించడం లేదని వెలిగండ్ల మండలం సిపిఎం పార్టీ నాయకులు రాయల మాలకొండయ్య అన్నారు. శుక్రవారం వెలిగండ్ల ఎస్సీ, బీసీ హాస్టల్లో సందర్శించి అక్కడ సమస్యలు విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. రెండు హాస్టల్ లను బాడుగ భవనాల్లో నిర్వహిస్తుండగా ఎస్సి హాస్టల్లో బాత్రూములు, లెటిన్స్ లేక బయటికి వెళున్నారని, ఆరుబయట స్నానాలు చేస్తున్నారని వారు గుర్తించారు. ఎస్సీ హాస్టల్లో 114 మంది ఉన్న114 మందికి తగ్గట్టు వసతులు కూడా లేవని వారన్నారు. బీసీ హాస్టల్లో 95 మంది పిల్లలు ఉన్న కొంత మెరుగ్గా వసతులు ఉన్నాయని వారు గుర్తించారు. రెండుహాస్టళ్ళు అద్దె భవనాల్లో దాదాపుగా 40



సంవత్సరాల నుంచి నడుస్తున్నా యని , అవి కూడా రేకుల షెడ్లు ఉన్నాయని,నేటికీ సరైన సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతు న్నారని వారు అన్నారు. ఇప్పటికైనా జిల్లా సంక్షేమ అధికారి, సంబంధిత మంత్రి జోక్యం చేసుకొని సంక్షేమ హాస్టల్లో రూపురేఖలు మార్చే దానికి ప్రభుత్వ బిల్డింగులు నిర్మించాలని, అద్దె భవనాల్లో ఉన్న విద్యార్థులకు నూటికి 75శాతం బయోమెట్రిక్ విధానం పెట్టి ప్రభుత్వపరంగా రావలసిన కాస్మెటిక్ వస్తువులు తదితరవి సరైన సమయంలో అందలేదని విద్యార్థులు చెప్పటం జరిగింది. అదే ప్రభుత్వ బిల్డింగులు ఉన్న ఎడల అన్ని వసతులుఉంటే బయోమెట్రిక్ పెట్టొచ్చని కనుక వెంటనే బయోమెట్రిక్ విధానం రద్దు చేయాలని, ధరలో పెరిగిన దానికి అనుగుణంగా మెనూ ఛార్జీలు పెంచా లని, కాస్మొటిక్ చార్జీలు పెంచి రెగ్యులర్గా చెల్లించా లని, ట్యూటర్లను రెగ్యులర్గా నడిపించాలని, తాగు నీరుసౌకర్యం లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతు న్నారని ప్యూరిఫై వాటర్ అందించాలని, బీసీ హాస్టల కు రెగ్యులర్ వార్డెన్ నియమించాలని వారన్నారు.

# కూటమి ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం

రేపల్లె, మేజర్‌న్యూస్: ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం రేపల్లె మున్సిపల్ కార్యాలయం ముందు మున్సిపల్ వర్కర్లు, ఏఐటియుసి నాయకుల ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించే అంతవరకు పోరాటాలు చేస్తామని ఏఐటీయూసీ బాపట్ల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పడమటి బిక్షాలు, జిల్లా ఏఐటీయూసీ నాయకులు సింగం వాణిశ్రీ, ఏఐటీయూసీ రేపల్లె ఏరియా నాయకులు కోనె శ్రీను, ఏఐటీయూసీ గౌరవాధ్యక్షుడు కనిగంటి రమేష్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం రేపల్లె మున్సిపల్ కార్యాలయం ముందు మున్సిపల్ వర్కర్లు, ఏఐటియుసి నాయకుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించి అనంతరం కమిషనర్ సాంబశివరావు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ



తమ సమస్యలను పరిష్కరించకపోతే నవంబర్ 3 నుండి తలపెట్టనున్న మున్సిపల్ సమ్మె విజయవంతం కై సన్నా హంకాలలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా ఆందోళన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు . మున్సిపల్ పర్మినెంట్ కార్మికులకు సంబం ధించిన పెండింగ్ డిఎ తదితర బకాయిలను విడుదల చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం 12వ పిఆర్సి ని ప్రకటించాలని, అయ్యార్ 30 శాతం ఇవ్వాలని, కార్మికుల బ్యాంక్ అకౌంట్ నుండి యాక్సిస్ బ్యాంకు లోనికి జీతాలను మళ్లించుకోవాలని కమిషనర్ల ఒత్తిడి నుండి ఆపాలని, 2023 నాటి ప్రభుత్వ ములో జరిగిన మున్సిపల్ సమ్మె విరమణ ఒప్పం దంలో భాగంగా సమ్మె కాలంలో చెల్లించవ లసిన జీతాలను, తదితర డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం రేపల్లె మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ మధుసూదన రావు కు సమ్మె నోటీసును మున్సిపల్ కార్మికులు, ఏఐటీయూసీ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ సుబ్రహ్మణ్యం, వై వేణు, జి శివ పార్వతి, ఎస్ శివరామకృష్ణ, మండే శాంత కుమారి, పి కోటయ్య, టి శ్యామల, వై పోతురాజు, టి. వెంకటరమణ, సుజాత, డి అర్జున్ రావు, ఎస్ శ్రీనివాసరావు, ఎం శంకర్, ముత్యాల లక్ష్మణరావు వై వెంకన్న, ఎస్ నాగరాజు, శీలం కోటయ్య, తదితర మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.



## ఈ పంట నమోదును పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ఈనెల 25వ తేదీ లోపు ప్రతి రైతు ఈ పంట నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి చుక్కా విజయరాజు తెలియజేశారు. శుక్రవారం ముత్తుపల్లి, పల్లపట్ల గ్రామాలలో సూపర్ చెక్ ఈ పంట నమోదులో రైతు పేర్లు, సర్వే నెంబర్లు, ఇమేజ్ మొదలగు విషయాలు ఆయన పరిశీలించారు. వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలు, యాంత్రికరణ, రాయితీలు, ధాన్యం అమ్ముకోవాలన్నా ఈ పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని చెప్పారు. ఇప్పటికీ 13.150 ఎకరాలలో గాను 11.285 ఎకరాలలో పంట నమోదు ప్రక్రియ పూర్తయినట్టు చెప్పారు. నిజాంపట్నం, ఆముదాలపల్లి, బాలాజీ పాలెం, పల్లపట్ల, ప్రజ్ఞం, కూచినపూడి, అడవుల దీవి, రైతు సేవ కేంద్రాల ద్వారా ఎంపిక చేసి రవాణా మిల్లర్ల విషయాలను తనిఖీ చేసి ఉన్నతాధికారులకు నివేదిక పంపినట్లు ఏవో తెలిపారు. ఈ సందర్భంగా నిజాంపట్నం, ముత్తుపల్లి, రైతు సేవా కేంద్రాలలో సూపర్ చెక్ ఈ పంట నమోదు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ మండల కోఆర్డినేటర్ (ఎల్ ఐ) శ్రీమతి యేమినేని శివకుమారి, వి ఏ ఏ లు జ్ఞానరాజు, నాగమణి, నాగరాజు, రైతులు పాల్గొన్నారు.




## విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యం

కనిగిరి, మేజర్‌న్యూస్: విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యమని కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవంను పురస్కరించుకొని కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని ముక్కు కాశిరెడ్డి గిరిజన కాలనీలో శుక్రవారం కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదరిక నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ పేద కుటుంబాల పిల్లలు ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకుని విద్యనభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. పేద పిల్లలకు విద్య అందించడంతో భవిష్యత్తులో వారికి ఆర్థిక ఆదాయం పెరగడం, పేదరికం, నిరుద్యోగం తగ్గడం జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, పారలీగల్ వాలంటీర్, బంగారు బాల్యం కమిటీ సభ్యులు, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మండ్రు రమేష్ బాబు, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సమస్యల పట్ల మహిళలకు అవగాహన

వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: మహిళలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యల పట్ల వారికి అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సామాజిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ జరీనా పర్వీన్ తెలియజేశారు. శుక్రవారం స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఎం ఎన్ ఏఆర్ సిస్ అనే కార్యక్రమం పై ఆశా వర్కర్లు,అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన సదస్సు నిర్వహించారు. డాక్టర్ జరీనా పర్వీన్ మాట్లాడుతూ యుక్త వయసులో ఆడపిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి ఆ సమస్యలను ఎవరి ద్వారా అయితే పరిష్కారం అవుతుందో వారి ద్వారా పరిష్కరించడానికి ప్రయత్నం చేయాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని తెలియజేశారు బాల్య వివాహాలు చేయడం వలన లేదా బాల్య వివాహం చేసుకున్న ఇబ్బందులు గురయ్యేది ఆడపిల్ల లని తహసిల్దారు సుశీల తెలిపారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి లక్ష్మీదేవి మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వస్తున్నటువంటి అంగ




న్వాడి సంతులిత ఆహారం గర్భిణీలు బాలింతలు పొందుకొని లబ్ధి పొందాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో రవి కుమార్ మాట్లాడుతూ బాలింతలకు గర్భిణీలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని వారికి అన్ని విధాలుగా తోడ్పాటు కల్పించాలని అందుకు అంగన్వాడి వర్కర్స్ ఆశ వర్కర్లు ఏఎన్ఎంలు కృషి చేయాలన్నారు.కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ పున్నారావు,చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ క్రాఫ్ ట్రస్ట్ ప్రోగ్రామ్ మేనేజర్ యన్ శ్రీనివాసరావు, అంగన్వాడీ వర్కర్లు ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రైతులు అభ్యంతరాలు ఉంటే తెలపాలి

రేపల్లె, మేజర్‌న్యూస్: ఇటీవల కురిసిన అధిక వర్షాలకు నష్టపోయిన పొలాలను వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలించి నివేదికను సోషల్ ఆడిట్ కు పంపటానికి సిద్ధం చేసిన జాబితాను సచివాలయంలో ఉంచారని మండల వ్యవసాయ శాఖ అధికారి మహేష్ బాబు తెలిపారు. శుక్రవారం మండలంలోని కామరాజు గడ్డ, చౌడాయపాలెం, విశ్వేశ్వరం,పిరాట్లంక గ్రామాలలో సెప్టెంబర్ అక్టోబర్లో కురిసిన అధిక వర్షాలకు నష్టపోయిన పొలాలను విలేజ్ టీం అయినటువంటి వీఆర్వో, వివిఎ ,పంచాయతీ సెక్రెటరీ, అలాగే విలేజ్ సర్వేయర్ సిబ్బంది సర్వే చేసినట్లు తెలిపారు. ఆ విలేజ్ లెవెల్ టీమ్స్ పైన తెలిపిన గ్రామాల్లో జరిగిన పంట నష్టం అంచనాలను తయారు చేసి సోషల్ ఆడిట్ పర్పస్ లో భాగంగా సచివాలయం నందు ఇటీవల కురిసిన అధిక రైతు సేవ కేంద్రాల నందు రైతుల సమక్షంలో డిస్ప్లే చేయడం జరిగింది ఆ లిస్టు పైన ఏవైనా అభ్యంతరాలు ఉంటే మూడు రోజుల్లోగా అనగా సోమవారం అనగా 20-10-2025 లోపు తెలియపరచాలని, అభ్యంతరాలు లేని ఎడల ఆ లిస్టు ఫైనల్ లిస్ట్ గా చేసి ఉన్నతాధికారులకు పంపించడం జరుగుతుందని తెలిపారు ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే పైన తెలిపిన టీం లో ఉన్న వాళ్ళకి తెలియపరచాలి అని మండల వ్యవసాయ అధికారి తెలిపారు.



## పెండ్లికుమారుని ఆశీర్వదించిన కదిరి బాబురావు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురం పట్టణానికి చెందిన ప్రముఖులు యాళ్ల వెంకటనారాయణ, లక్ష్మీనారాయణమ్మ దంపతుల కుమారుడు యాళ్ల నరేంద్ర వివాహ వేడుకలు గురువారం రాత్రి జరిగాయి. వివాహ వేడుకల్లో కనిగిరి మాజీఎమ్మెల్యే, వైసిపి విశాఖ పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు పాల్గొని పెండ్లికుమారుడు నరేంద్రను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కదిరిబాబురావు, అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు చందు శ్రీనివాస్, మన్నేపల్లి రవికుమార్, జె.రాజా, మన్నేపల్లి సురేష్, తోట అశోక్ నాయుడు, గణపా సురేష్, బోయిన మాలకొండయ్య, మాల్యాద్రి, యస్.పి.నాయుడు, మునగల నారాయణరెడ్డి, బోయిన రాయుడు, బి.మహేంద్ర, టి.యల్.నారాయణ, యం.కృష్ణ, బాలనారాయణ, కాలువ నరసయ్య, రవి, అభిమానులు, స్థానికులు పాల్గొన్నారు.

## వాహనచోదకులు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలి

పిట్టలవానిపాలెం , మేజర్‌న్యూస్: ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరు శిరస్త్రాణం ధరించి వాహనాన్ని నడపాలి. శిర స్త్రాణం ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలను వాహనదారులకు ఎస్ఐ వివరించారు. జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు బాపట్ల డి.ఎస్.పి రామాంజనేయులు సూచనల మేరకు ఆదివారం చందోలు రెడ్డిపాలెం టోల్ ప్లాజా వద్ద ఎస్సై మర్రి వెంకట శివకుమార్ వాహన తనిఖీలు నిర్వహించారు. శిరస్త్రాణం లేకుండా ప్రయాణించే వాహనదారులకు శిరస్త్రాణం ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలను వాహన దారులకు వివరించారు. అలాగే శిరస్త్రాణం లేకుండా వాహనం నడిపే వారికి చలానా విధిం చారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదం వల్ల ఎవరు మరణించకూడదని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వాహదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించామని ఎస్ఐ



తెలిపారు. ద్విచక్ర వాహనాలు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించి వాహనానికి సంబంధించిన వాహన పత్రాలు వాహనంలో ఉండాలని సూచించారు. అలాగే మద్యం సేవించే వాహనం నడిపితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.. రోడ్డు ప్రమా దంలో ఎవరు మరణించకూడదనే సంకల్పంతో జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు డిఎస్పి గోగినేని రామాంజనీయులు సూచనలతో వాహన తనిఖీలు నిర్వహిస్తున్నామని ఎస్ఐ తెలిపారు. ఈ తనిఖీలలో ట్రైనింగ్ ఎస్ఐ రాజ్యలక్ష్మి, చందోలు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## స్కూల్ గేమ్ ఫెడరేషన్ హాకీ జట్లు ఎంపిక

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మైనంపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జిఎఫ్) ఆధ్వర్యంలో అండర్ 14 మరియు 17 బాలబాలికల జిల్లా హాకీ జట్ల ఎంపికలు శుక్రవారం జరిగాయి. ఈ ఎంపికల్లో పాల్గొన్న క్రీడాకారుల మధ్య పోటీలు నిర్వహించి క్రీడా నైపుణ్యం ప్రదర్శించిన వారిని జిల్లా జట్టుకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు డి.శ్రీనివాసరావు, తిరుమల శెట్టి రవికుమార్ తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు త్వరలో వివిధ జిల్లాలలో జరగబోయే రాష్ట్రస్థాయి టోర్నమెంట్‌లో పాల్గొంటారని ప్రకాశం జిల్లా ఎస్‌జిఎఫ్ సెక్రటరీస్ చెక్కా వెంకటేశ్వర్లు ఎ.శిరీష తెలిపారు. ఈ ఎంపికలను ప్రకాశం జిల్లా డీఈవో ఎ.కిరణ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు డివిఎల్ నరసింహారావు, సంతనూతలపాడు ఎంఈఓ వెంకారెడ్డి, స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ ఆకుల బ్రహ్మయ్య, ప్రధానోపాధ్యాయులు ఆళ్ల వెంకటేశ్వర్లు, ఎస్‌జి ఎఫ్ సెక్రటరీస్ వెంకటేశ్వర్లు, శిరీష, హనుమాన్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా టపాసులు అమ్మితే కఠిన చర్యలు

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని టంగుటూరు గ్రామం, మండలం పరిధిలోని దీపావళి ముందు గుండు సామాగ్రి అమ్మే వ్యాపారస్తులకు తెలియజేశారు. రాబోయే దీపావళి సందర్భంగా ఎవరైనా దీపావళి మతాబులు అమ్మే వ్యాపారం తాత్కాలికంగా చేయాలని అనుకుంటే తప్పనిసరిగా దీపావళి మతాబులు అమ్మే తాత్కాలిక లైసెన్సు తప్పనిసరిగా పొందాలన్నారు. ఈ లైసెన్సు ఒంగోలు ఆర్డీవో ఇస్తారన్నారు. ఈ పర్మిషన్ లేకుండా ఎవరైనా గానీ తాత్కాలికంగా అయినప్పటికీ దీపావళి మతాబులు అమ్మిన యెడల ఆ దీపావళి మతాబులను స్వాధీనం చేసుకుని వారి మీద క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలియచేశారు. ఎవరైనా తాత్కాలిక పర్మిషన్ లేకుండా ఈ దీపావళి మతాబులు అమ్మినా యెడల వారి సమాచారాన్ని ఈ క్రింది నెంబర్‌కు తెలియజేయవలసిందిగా ప్రజలను కోరారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# ఎస్సీ, బీసీ సంక్షేమ హాస్టళ్లకు ప్రభుత్వ భవనం నిర్మించాలి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: విద్యార్థులకు ఏర్పాటు చేసిన సంక్షేమ హాస్టల్లో సంక్షేమం ఎక్కడా కనిపించడం లేదని వెలిగండ్ల మండలం సిపిఎం పార్టీ నాయకులు రాయల మాలకొండయ్య అన్నారు. శుక్రవారం వెలిగండ్ల ఎస్సీ, బీసీ హాస్టల్లో సందర్శించి అక్కడ సమస్యలు విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. రెండు హాస్టల్ లను బాడుగ భవనాల్లో నిర్వహిస్తుండగా ఎస్సీ హాస్టల్లో బాత్రూములు, లెట్రిన్ లేక బయటికి వెళ్తున్నారని, ఆరుబయట స్నానాలు చేస్తున్నారని వారు గుర్తించారు. ఎస్సీ హాస్టల్లో 114 మంది ఉన్న114 మందికి తగ్గట్టు వసతులు కూడా లేవని వారన్నారు. బీసీ హాస్టల్లో 95 మంది పిల్లలు ఉన్న కొంత మెరుగ్గా వసతులు ఉన్నాయని వారు గుర్తించారు. రెండుహాస్టళ్ళు అద్దె భవనాల్లో దాదాపుగా 40 సంవత్సరాల నుంచి నడుస్తున్నా యని , అవి కూడా రేకుల షెడ్లు ఉన్నాయని,నేటికీ సరైన సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతు న్నారని వారు అన్నారు. ఇప్పటికైనా జిల్లా సంక్షేమ అధికారి, సంబంధిత మంత్రి జోక్యం చేసుకొని సంక్షేమ హాస్టల్లో రూపురేఖలు మార్చే దానికి ప్రభుత్వ బిల్డింగులు నిర్మించాలని, అద్దె భవనాల్లో ఉన్న విద్యార్థులకు నూటికి 75శాతం బయోమెట్రిక్ విధానం పెట్టి ప్రభుత్వపరంగా రావలసిన కాస్మొటిక్ వస్తువులు తదితరవి సరైన సమయంలో అందలేదని విద్యార్థులు చెప్పటం జరిగింది. అదే ప్రభుత్వ బిల్డింగులు ఉన్న ఎడల అన్ని వసతులుఉంటే బయోమెట్రిక్ పెట్టొచ్చని కనుక వెంటనే బయోమెట్రిక్ విధానం రద్దు చేయాలని, ధరలో పెరిగిన దానికి అనుగుణం గా మెనూ ఛార్జీలు పెంచాలని, కాస్మొటిక్ చార్జీలు పెంచి రెగ్యులర్గా చెల్లించాలని, ట్యూటర్లను రెగ్యులర్గా నడిపించాలని, తాగు నీరుసౌకర్యం లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని వ్యూరిఫై వాటర్ అందించాలని, బీసీ హాస్టల కు రెగ్యులర్ వార్డెన్ నియమించాలని వారన్నారు.



## వైసిపి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ

అద్దంకి, మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం అద్దంకి పట్టణంలో ఐదవ వార్డులో శుక్రవారం రాత్రి జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ పాల్గొన్నారు. జగన్మోహన్ రెడ్డి మంజూరు చేయించిన మెడికల్ కాలేజీ లను ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రైవేట్ పరం చేస్తుందని విమర్శించారు. ప్రైవేట్ పరం చేయటాన్ని వ్యతిరేకిస్తూ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నియోజకవర్గ ఇన్చార్జ్ చింతలపూడి అశోక్ కుమార్ తెలిపారు. ఉదయం 3,4,6 వార్డులలో పట్టణ పార్టీ అధ్యక్షుడు కాకాని రాధాకృష్ణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ విభాగాల నేతలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం పెదపులివర్రు సబ్ స్టేషన్ నందు ఆర్డి ఎస్ ఎస్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్ కు అంతరాయం ఏర్పడుతుందని రేపల్లె డిప్యూటీ ఈఈ ఓ ఎస్ డి.డి శ్యామసుందర బాబు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ మెయిన్ లైన్,సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల దృష్ట్యా ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 వరకు పెదపులివర్రు సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో విద్యుత్ కు అంతరాయం ఏర్పడుతుందని ఆయన తెలిపారు. ఈ అసౌకర్యాన్ని ప్రజలు, వినియోగదారులు తెలుసుకొని సహకరించవలసిందిగా ఆయన కోరారు.



## బిజెపి ఆధ్వర్యంలో పేదరిక నిర్మూలన దినోత్సవం

బాపట్ల, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం బిజెపి మాజీ పట్టణ అధ్యక్షులు ఆవుల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో భావన్నారాయణ గుడి వద్ద కొంతమంది నిరుపేదలకు భోజనం ప్యాకెట్లను అందజేశారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్ర రామకృష్ణ సీనియర్ నాయకులు ముప్పవల శ్రీనివాసులు, శ్రీనివాస్ రాజు ఎమ్మెల్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



## ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ సంతకాల సేకరణ

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగ న్మోహన్ రెడ్డి పిలుపు మేరకు,కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ పర్యవేక్షణలో మండలంలోని చాకిచర్ల గ్రామ పంచాయతీ నందు మెడి కల్ కాలేజీల,ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకా ల సమీకరణ, రచ్చబండ, మండల, గ్రామ పార్టీకి సంబం ధించిన వివిధ విభాగాల కమిటీలను శుక్రవారం ఎన్నుకో వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్య క్షుడు నన్నం పోతురాజు, సీనియర్ నాయకుడు లేళ్ల పల్లి చంద్రశేఖర్, రాష్ట్ర వైఎస్ఆర్సిపి సంయుక్త కార్యదర్శి వెలిచెర్ల ధనకోటి, రాష్ట్ర వైఎస్ఆర్ పార్టీ యువజన విభాగం జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి వెలిచెర్ల చంద్ర శేఖర్, యువజన విభాగం జిల్లా కార్యదర్శి కోటు కోటయ్య, నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు నేతి నవీన్ యాదవ్, మండల మండల బీసీ సెల్ అధ్యక్షుడు రామనాథ్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## బాణసంచా జాగ్రత్తలు పాటిస్తూ కాల్చుకోవాలి



పిట్టలవానిపాలెం మేజర్ న్యూస్: మండల గ్రామీణ ప్రజలకు ముందుగా దీపావళి పండుగ శుభాకాంక్షలు.ఇంటిల్లపాది పిల్లలు,పెద్దలుప్రతిఒక్కరు సంతోషంగాదీపావళి పండుగ ను తగు జాగ్రత్తలతో బాణసంచాను కాల్చుకోవలని కోరుకుంటున్నారు.బాణాసంచా కాల్చేటప్పుడు పాటించవలసిన జాగ్రత్తలు బాణసంచా కాల్చేటప్పుడు కాటన్ దుస్తులు కళ్ళజోడు ధరించాలి. బాణసంచా కాల్చున ప్పుడు ముఖమును ప్రక్కకు త్రిప్పి కాల్చవలెను బహిరంగ ప్రదేశాలలో ఎవరికి ఇబ్బంది లేకుండా బాణసంచా కాల్చాలినిప్పంటించిన పేలని బాణాసంచాను దగ్గరగా వెళ్లి ముట్టుకో కుండా వాటిపై నీటిని చల్లాలి గాజు సీసాల్లో, లోహపు డబ్బాల్లో ఉంచి బాణసంచా కాల్చరాదు.మంటలు వేగంగా అంటుకునే పెట్రోల్ బంకులు, వరిగడ్డి వాములు, పూరి గుడిసెలు వంటి వాటికి దూరంగా బాణసంచా కాల్చాలి.ముసలి వారు,అనారోగ్యం ఉన్నవారు మరియు చిన్న పిల్లలు ఉన్న చోట ఎక్కువ శబ్దం వచ్చే టపాసులను కాల్చరాదు.అనుకోని సంఘటనలు జరిగినప్పుడు వాటిని ఎదుర్కోడానికి బక్కెట్లలో నీటిని మరియు ప్రథమ చికిత్స సామాగ్రిని సిద్ధంగా పెట్టుకోవాలిశబ్ద కాలుష్యం, వాయు కాలుష్యము కలుగకుండా పర్యావరణ హితమైన బాణసంచా కాల్చాలి ఆస్పత్రులు,స్కూల్స్, కార్యా లయాలకు దూరంగా బాణాసంచా కాల్చాలి. పిల్లలు, పెద్దల సమక్షంలో మాత్రమే బాణసంచా కాల్చే విధంగా పెద్దలు చర్యలు తీసుకోవాలి. అగరబత్తిల సహాయంతో బాణసంచా కాల్చాలి గుర్తింపు పొందిన షాపుల్లో మాత్రమే బాణాసంచా కొనుగోలు చెయ్యాలిఏదైనా అనుకోని సంఘటన జరిగితే వెంటనే 101, 08643-224311 నెంబర్ కు కాల్ చేయాలని తెలియజేశారు.



## అండర్ పైప్ లైన్ డ్రైనేజ్ పనులను పరిశీలించిన చైర్మన్ సాంబశివరావు

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డ్ రామ్ నగర్ నందు అండర్ పైప్ లైన్ డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు పరిశీంచారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రజలతో మాట్లాడి చైర్మన్ సమస్యను అడిగి తెలుసుకున్నాడు. వీరితో పాటు ఎఇ రవి కుమార్, ఎలక్ట్రికల్ ఎఇ, కాంట్రాక్టర్, మున్సిపల్ సిబ్బంది, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంట్లో నుండి వెళ్లిన బాలికను కుటుంబ సభ్యులకు అప్పగింత




చీరాల, మేజర్‌న్యూస్: చీరాల సబ్ డివిజన్ శక్తి టీం సిబ్బంది ఒంటరిగా ఉన్న ఒక బాలికను గుర్తించి తనతో మాట్లాడి తను వ్యక్తిగత కారణాలతో తల్లిదండ్రుల మీద కోప్పడి ఇంట్లో నుండి వచ్చేసినట్టుగా తెలుసుకొని.., తనకు కౌన్సిలింగ్ ఇచ్చి తదుపరి వారి తల్లిదండ్రులను పిలిపించి సదరు బాలికను వారి తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ సందర్భంగా చీరాల ఒకటో పట్టణ ఇన్స్పెక్టర్ సూరేపల్లి సుబ్బారావు గారు మాట్లాడుతూ బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమా మహేశ్వర్ నేతృత్వంలో జిల్లావ్యాప్తంగా శక్తి టీం లు పనిచేస్తున్నాయని దీనిలో భాగంగానే చీరాల సబ్ డివిజన్ శక్తి టీం సభ్యులు శుక్రవారం ఒంటరిగా ఉన్న జాహ్నవి అనే ఒక 17 సంవత్సరాల బాలికను చీరాలలోని కోట్ల బజారు నందు ఉండటం గమనించి ఒంటరిగా సూట్ కేసులతో ఉండటం గమనించి సదరు బాలికతో సామరస్యంగా మాట్లాడి తన వివరాలు తెలుసుకొని, తాను ఎందుకు ఎక్కడ ఉన్నదో తెలుసుకోగా.., ఇంట్లోని తల్లిదండ్రుల తో గొడవ అయ్యి వచ్చేసానని తన యొక్క ఇంటికి వెళ్ళమని ఒంటరిగా బతుకుతానని చెప్పగా వెంటనే సదరు బాలికను స్టేషన్ కు తీసుకుని వచ్చి మహిళా ఎస్సై రాజ్యలక్ష్మి సమక్షంలో తల్లిదండ్రులను కూడా పిలిపించి సదరు బాలికకు, తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి ఇంటికి పంపించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో చీరాల శక్తి టీం సిబ్బంది శివకుమారి, కానిస్టేబుల్ సుబ్బారావు, కానిస్టేబుల్ సునీత, సిబ్బంది పాల్గొన్నారు.



## చెక్‌పోస్టులకు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి: ఎస్సై

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వావిలేటిపాడు అడ్డరోడ్డు వద్ద చెక్పోస్ట్ ఉండగా జరుగుమల్లి ఎస్సై బి.మహేంద్ర సందర్శించగా ఇక్కడ ఎవరు చెక్పోస్ట్ నిర్వహించారని ఏఎంఆర్ నిర్వాహకులను పిలిచి మాట్లాడగా ఇక్కడ ఈ చెక్పోస్ట్ ఏఎంఆర్ సమస్త ద్వారా మైనింగ్లు గ్రావెల్ ను సీసీ కెమెరా ద్వారా అడ్డుకునేందుకు ఇక్కడ చెక్పోస్ట్ నిర్వహించారన్నారు. ఏఎంఆర్ సిబ్బంది ముత్యాలరావు మన్మోహన్ రావు ఎస్సైకి సమాధానం ఇచ్చారు. దీంతో ఎస్ఐ మాట్లాడుతూ అనుమతి తప్పనిసరిగా ఉండాలని అనుమతి లేకుండా ఎటువంటి చెక్పోస్టులు నిర్వహించరాదని ఈ సందర్భంగా ఎస్సై పేర్కొన్నారు.

## బాణాసంచా విక్రయాలకు అనుమతి తప్పనిసరి



దర్శి, మేజర్‌న్యూస్: రానున్న దీపావళి పండుగను దృష్టిలో ఉంచుకొని శుక్రవారం దర్శి పట్టణంలో చిల్లర అంగళ్లను దర్శి సిఐ వై రామారావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆ షాపులలో ఎవరైనా అనుమతి లేకుండా బాణాసంచాను అమ్మటానికి నిల్వ ఉంచి ఉన్నారేమోనని సోదాలు నిర్వహించారు. దర్శి పట్టణంలోని కురిచేడు రోడ్డు లో ఉన్న హోల్సేల్ అంగళ్లను దర్శి సిఐ వై.రామారావు, దర్శి ట్రాఫిక్ ఎస్ఐ బాషా వారి సిబ్బంది తోటి తనిఖీ చేసి ఆ షాపుల వారికి ఎలాంటి బాణాసంచా సామాగ్రి ఉంచరాదు అని వారికి చెప్పడం జరిగింది. అలాగే ఎవరైనా అనుమతి లేకుండా బాణాసంచా సామాగ్రిని వారి షాపుల వద్ద గాని గోడౌన్ల వద్ద గాని ఇళ్ల వద్ద గాని పెద్ద మొత్తంలో నిల్వ ఉంచుకున్న, అమ్మినా అటువంటి వారిపైన చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతోంది అని సీఐ హెచ్చరించారు.

## నీటి ట్యాంకర్ శుభ్రత



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తాళ్లూరు గ్రామంలో పారిశుధ్య పనులు పంచాయతీ కార్యదర్శి షహనాజ్ బేగం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజల అవసరం కోసం నిర్మించిన దీపబోర్ నీటి ట్యాంకర్లను పాచి పట్టకుండా వైటవాష్ వేయించడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# వైసిపి ఆధ్వర్యంలో 'కోటి సంతకాల' సేకరణ



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తర్లుపాడు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ మెడికల్ కళాశాలలనుప్రైవేటీకరణచేయడాన్ని నిరసిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ఉధృతంగా జరిగింది. వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి అన్నా వెంకట రాంబాబు ఈ కార్యక్రమాన్ని తర్లుపాడు గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నా రాంబాబు మాట్లాడుతూ, ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేయడం వల్ల బడుగు, బలహీన వర్గాలు, పేద, మధ్యతరగతి ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగు తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్నివెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ, ప్రజల నుంచి కోటి సంతకాలను సేకరించే కార్యక్రమంలో భాగంగా ఈకార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలి పారు. ఈ నిరసనకార్యక్రమంలోతర్లుపాడు మండల ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి సుబ్బారెడ్డి,జడ్పిటీసి వెన్నాఇందిరా హనుమారెడ్డి, మాజీఎంపీపీగాయం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వైసిపీ యూత్ సహాయ కార్యదర్శిగా యం.శ్రీనివాసరెడ్డి, తర్లుపాడు మండల వైసీపీకన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు,వైస్ఎంపీపీ పుణ్యవతమ్మ తర్లుపాడు సర్పంచ్ పల్లెపోగు వరాలు, తర్లుపాడు ఎంపీటీసి వన్నెబోయిన అంకమ్మ,మీర్జా పేట ఎంపీటీసీ దేవీ రెడ్డి పార్వతి రమేష్ రెడ్డి, మాజీ సొసైటీ ఛైర్మన్ ఎక్కండిరామిరెడ్డి, మాజీసొసైటీ ఛైర్మన్, కుందురు సత్యనారాయణరెడ్డి,మాజీ సర్పంచ్ తాటి మల్లారెడ్డి, వైసీపీనాయకులు మందకొండారెడ్డి, మీర్జెపేట సర్పంచి, దర్భసుల మీరయ్య,పోతలపాడు సర్పంచ్ గాయం శ్రీనివాసరెడ్డి, కలుజువ్వలపాడు సర్పంచ్ శిఖామణి, తర్లుపాడు వైస్ సర్పంచ్ వెన్నాసత్యనా రాయణరెడ్డి, కలుజువ్వాలపాడు ,ఎంపీటీసిఎక్కంటి తిరుపతిరెడ్డి, తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు ప్రజల వద్దకు వెళ్లి ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ పెద్ద ఎత్తున సంతకాలను సేకరించారు.



## సచివాలయాన్ని ఎంపీడీవో సత్యం తనిఖీ

కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని అల్లినగరం గ్రామపంచాయతీలో గల గ్రామ సచివాలయాన్ని స్థానిక ఎంపీడీవో ఎస్.సత్యం శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలోని సిబ్బంది హాజరు పట్టీని, మూమెంట్ రిజిస్టర్ను, రికార్డులను పరిశీలించి సిబ్బందికి సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన సర్వేలను ఎప్పటికప్పుడు చేస్తూ ప్రభుత్వ సంక్షేమాన్ని ప్రజలకు అందచేయడానికి బాధ్యతగా విధి నిర్వహించాలని, రికార్డుల నిర్వహణను సక్రమంగా ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. సచివాలయ సిబ్బంది డిడిఓకు అందుబాటులో ఉంటూ పై అధికారులు తెలియపరిచిన సర్వేలను ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ నివేదికలను అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి దస్తగిరి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ

పెద్దారవీడు, మేజర్‌న్యూస్: మండలంలోని ప్రగళ్ళ పాడు గ్రామం యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు క్యూఆర్ కోడ్ నూతన రేషన్ కార్డుల పంపిణి చేశారు. ఈ సందర్భంగా రేషన్ కార్డుదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణి చేశారు. కార్యక్రమంలో ఎర్రగొండపాలెం నియోజకవర్గ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి మూడమంచు కొండ గురువయ్య, డీలర్ బొరిగొర్ల అనంతలక్ష్మి, బద్వీడు పంచాయితీ వైస్ ప్రెసిడెంట్ మూడుమంచు వెంకటేశ్వర్లు, టీడీపీ కూటమి నాయకులు, కార్డు దారులు పాల్గొన్నారు.

## సోలార్ ఇన్‌స్టాలేషన్‌ను పరిశీలించిన ఎంపిడిఓ



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని అల్లినగరం పంచాయతీ తిమ్మారెడ్డి పల్లె గ్రామ సమీపంలోని పొలాలలో సోలార్ ఇన్స్టాలేషన్ పనులను స్థానిక ఎంపీడీవో ఎస్.సత్యం శుక్రవారం నాడు పరిశీలించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతులకు సోలార్ ప్రాజెక్టుల ద్వారా ప్రోత్సహించడం జరుగుతుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే అదే గ్రామంలో ప్రభుత్వ పాఠశాల వద్ద మురుగు కాలువలను పరిశీలించి అక్కడ నీళ్ల నిలబడటానికి కారణాలను అడిగి తెలుసుకుని, వెంటనే మీరు నిల్వ ఉండకుండా ఉండేలా ప్రభుత్వం ద్వారా సోక్ పిట్ ను ఏర్పాటు చేసుకొని చర్యలు తీసుకోవాలని స్థానిక సిబ్బందికి సూచించడం జరిగింది. స్థానికంగా ఏదైనా సమస్య ఎదురైనప్పుడు పై అధికారులు వచ్చి పరిశీలించి సూచనలు ఇచ్చేవరకు సమస్యను అలానే ఉంచడం మంచి పద్ధతిగాదని, స్థానికంగా చేసుకోగలిగిన పనులను వెంటనే చేసుకొని తీవ్రం కాకుండా చూసుకోవాలని, అంతేకాకుండా పాఠశాలల వద్ద మురుగునీరు కేంద్రీకృతం కావడం వల్ల పిల్లలు అనారోగ్యం పాడిన పడే అవకాశం ఉంటుంది. ఇటువంటి పునరావృతం కాకుండా చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.




## విద్యుత్తు కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని విద్యుత్ శాఖ కార్యాలయం ఎదురుగా విద్యుత్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి సిఐటియు కనిగిరి మండల కమిటీ అధ్యక్షుడు పి.నరేంద్ర మాట్లాడుతూ విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరారు. 2022 పీఆర్సీ ఎరియర్స్ ఇవ్వాలన్నారు. జీతాలు వ్యత్యాసం లేకుండా అందరికీ సమాన పనికిసమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బేసిక్ పే రూ.46వేలు ఇవ్వాలని, కాంట్రాక్ట్ కార్మికులకు కోటి రూపాయల ఇన్సూరెన్స్ కల్పించాలని కోరారు. అన్లిమిటెడ్ హెల్త్ కార్డు లివ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.10 లక్షలు ఇవ్వాలని కోరారు. బిల్లు కలెక్టర్లు, స్టోర్ హమాలీలు, మీటర్ రీడర్ల, ఎస్.పి.ఎం.లకు కనీస వేతనం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ప్రసాద్, మార్క్, గురవయ్య, వేణుగోపాల్, హాజరత్, మాల్యాద్రి, శ్రీను, నాగేంద్ర, పిచ్చయ్య, రమణయ్య, చంటి, టోపీవలి పాల్గొన్నారు.



## ఎరువుల గూడెంను సందర్శించిన ఏవో

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నందన గ్రామంలో రైతు భరోసా కేంద్రంలో ఉన్న యూరియా ఎరువులను శుక్రవారం మండల వ్యవసాయ శాఖ అధికారి ఐ.కాశీ విశ్వనాథ్ పేర్కొన్నారు. ఎరువులు భరోసా కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని రైతులు వాటిని వినియోగించుకోవాలని ఏవో మరోసారి గుర్తు చేశారు.

## కాటమరాజు గంగా భవాని ఆలయానికి ఆర్టీసీ బస్సు ఏర్పాటు



పెద్దారవీడు, మేజర్‌న్యూస్: ఎర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు చొరవతో పెద్దారవీడు మండలం గుండంచర్ల సమీపంలో వెలసిన శ్రీ వేనూతల కాటమరాజు గంగా భవాని ఆలయానికి ప్రతి ఆదివారం ఆర్టీసీ బస్సును ఏర్పాటు చేశారు. ఆలయానికి వెళ్లడానికి భక్తులు ఇబ్బందులుపడుతున్న నేపథ్యంలో టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆర్టీసీ ఆర్ఎం సుధాకర్ తో మాట్లాడి ప్రతి ఆదివారం ఆర్టీసీ బస్సు సౌకర్యం ఉండేలా కోరారు. ఎరిక్షన్ బాబు విజ్ఞప్తి మేరకు బస్సు ను వేశారు. దీంతో ఆర్టీసీ రీజినల్ మేనేజర్‌కి ధన్యవాదాలు తెలిపారు. భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవడమే కాకుండా సుంకేసుల, గుండంచర్ల గ్రామాలకు గతంలోనే 54 లక్షల రూపాయలతో తారు రోడ్డును ఎరిక్షన్ బాబు జిల్లా కలెక్టర్‌ని కోరి వేయించారు. దీంతో గ్రామస్తులు, భక్తులు ఎరిక్షన్ బాబు కృషికి హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## క్రీడలలో శారీరక దృఢత్వం పెంపొందుతుంది

కర్లపాలెం, మేజర్ న్యూస్.చదువుతో పాటు క్రీడలు ఆడడం వల్ల శారీరక దృఢత్వం పెంపొందుతుందని జిల్లా విద్యాశాఖాధికారి పురుషోత్తం అన్నారు.కర్లపాలెం మండలం యాజలి హైస్కూల్ లో బాపట్ల డివిజన్ స్థాయి 69 వ స్కూల్ ఫెడరేషన్ వాలీబాల్ ఆటల పోటీలను ఆయన ప్రారంభించారు.మొత్తం 12 మండలాల నుంచి 40 టీములు అండర్-14,17 బాల బాలికల విభాగంలో పోటీలు జరిగాయి.వీరిలో ప్రతిభకనబరచిన వారిని డిస్ట్రిక్ట్ జట్టులోకి ఎంపికలు నిర్వహించారు.వాలీబాల్ విజేతలను ప్రకటించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు మనోరంజని, విజయశ్రీ,ప్రధానోపాధ్యాయులు సుగుణమణి, విజయభాస్కర్ రెడ్డి,వేణు మాధవ్,పి డి మెర్సీ తదితరులు పాల్గొన్నారు

## ఎ.పి.జి.బి బ్యాంకు మిత్ర చేతివాటం

- లక్షల్లో నగదు స్వాహా
- లబోదిబోమంటున్న ఖాతాదారులు

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోనిశంకరాపురం గ్రామంలో బ్యాంకు మిత్ర లక్షల్లో నగదు స్వాహా చేసినట్లు ఆరోపణలు వెలువడుతున్నాయి. స్వయం సహాయక గ్రూపులు ఇచ్చే నగదును బ్యాంకుల్లో జమ చేయకుండా తమ ఇష్టానుసారం వాడుకుందని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ తంతు కథ కొన్ని రోజుల నుండి జరుగుతున్నట్లు బాధితులు తెలిపారు. స్వయం సహాయ గ్రూపులు నెలవారి కట్టే డబ్బులను కట్టడం లేదు. కొన్ని గ్రూపుల వాళ్ళు ఇచ్చే డబ్బులు ఐదో తేదీ లోపు బ్యాంక్ అకౌంట్‌లో జామ్ చేయాల్సి ఉండగా వారు కట్టిన డబ్బులను 22,23 తేదీల్లో జామ చేసినట్లు ఆధారాలు ఉన్నాయి. అంతేకాకుండా బ్యాంకు మిత్ర వద్దకు వెళ్లి డబ్బులు డ్రా చేసి వృద్ధులు అకౌంట్ నుండి అదనంగా నగదు డ్రా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయంపై ఎస్. హెచ్. జి గ్రూప్ సభ్యులు ఖాతాదారులు ఆమెను నిలదీగా తాను చేసిన తప్పును కొంతమేర ఒప్పుకొని కొన్ని విషయాల్లో తనకు సంబంధం లేదని జవాబు దాటవేసినట్లు పలువురు అంటున్నారు. కొందరివి నగదు తిరిగి చెల్లించినట్లు సమాచారం. గత మూడు రోజులు నుండి బ్యాంకు చుట్టూ ఎస్.హెచ్.జి గ్రూప్ సభ్యులు తిరుగుతున్నారు. దీనిపై సమగ్ర విచారణ చేసి ఏపీజీబీ బ్యాంకు ఖాతాదారులకు న్యాయం చేయవలసిందిగా పలువురు కోరుతున్నారు.



## ఉపాధ్యాయ ఫెడరేషన్ సభ్యత్వ నమోదు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వివిధ పాఠశాలల్లో నూతనంగా విధులల్లో చేరిన నూతన ఉపాధ్యాయులను ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సంఘ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఉపాధ్యాయ సర్వీస్ రూల్స్ గురించి, నూతనంగా చేరిన వారు పూర్తి చేయవలసిన అప్లికేషన్స్ గురించి, యూనియన్ విషయాల గురించి తెలియజేయడం జరిగింది. తదనంతరం నూతన ఉపాధ్యాయుల చేత ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సభ్యత్వ నమోదు చేయించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మండల అధ్యక్షులు పిచ్చయ్య, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు , జిల్లా కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి, ఆర్థిక కార్యదర్శి సుబ్బరాయుడు, సీనియర్ నాయకులు బాల వెంకటేశ్వర్లు, మస్తాన్, షేరాన్ పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఆర్మీ జవాన్ మృతి



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలంలోని చిట్టిచర్ల గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ కమ్మరపల్లి వెంకటరమణ అనారోగ్యంతో గురువారం మధ్యాహ్నం జైసల్మార్ రాజస్థాన్‌లో మరణించారు. ఈయన 2012లో ఈఎంఈ ఆర్మీకి సెలెక్ట్ అయినాడు. ఇతనికి భార్య వనజ, కుమారుడు ,కూతురు ఉన్నారు. ఈయన పార్థివ దేహం చిట్టిచెర్లకు తీసుకురానున్నట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు.

## నేడు జిఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై అవగాహన

దర్శి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సూపర్ జి.ఎస్టి, సూపర్ సేవింగ్స్ గురించి ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమం ఏర్పాటుచేసినట్లు టౌన్ ఏఈ సచిన్ కుమార్ తెలిపారు. అందులో అందులోభాగంగా విద్యుత్ శాఖా ఆధ్వర్యంలో శనివారం అవగాహనా సదస్సు ఎంపీడీఓ ఆఫీసు నందు నిర్వహించబడునని ఎఈ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ కార్యక్రమంలో పాల్గొనవలసినదిగా ఎఈ సచిన్ కుమార్ కోరారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# 23లోగా అనధికార లేఅవుట్ ప్లాట్లను క్రమబద్దీకరించుకోండి: మున్సిపల్ కమిషనర్



చీమకుర్తి, మేజర్‌న్యూస్: లే అవుట్ రెగ్యుల రైజేషన్ స్కీము (ఎల్ఆర్ఎస్) గడువు ఈ నెల 23తో ముగుస్తున్నందున, లే అవుట్ యజమానులు మరియు ప్లాట్ల యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా మున్సిపల్ కమీషనరు వై రామకృష్ణయ్య కోరారు. శుక్రవారం చీమకుర్తి మునిసిపల్ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరంలో తెలియజేశారు. చీమకుర్తి పురపాలక సంఘ పరిధిలో 52 అనధికార లే అవుట్లు ఉన్నాయని, అందులో ఇప్పటివరకు 30 అనధికార లే అవుట్లను క్రమబద్ధీకరించియు న్నామని, మిగతా 22 లే అవుట్లు వివిధ దశలలో ఉన్నవని తెలిపియున్నారు. కావున సదరు లే అవుట్ల యజమానులు మరియు అందులో ప్లాట్లు కొన్నవారు గడువులోగా దరఖాస్తు చేసుకొన్నయెడల ఎల్ఆర్ఎస్ అనుమతులు ఇవ్వగలవారమని తెలియజేశారు. తేది. 30.06.2025 నకు ముందు ప్లాట్‌గా రిజిస్టర్ కాబడిన అన్ని లేఅవుట్ / ప్లాట్లను ప్రభుత్వం వారు నిర్దేశించిన మేరకు 10% ఓపెన్ స్పేస్ లేదా 14% ఓపెన్ స్పేస్ చార్జీలలో 50% ఫీజును పీనలైజేషన్ చార్జీలతో సహా చెల్లించి క్రమబద్ధీకరించుకోవలసినదిగా తెలియజేశారు. అదే విధముగా 4000 చదరపు మీటర్ల లోపు విస్తీర్ణం కలిగి, లే అవుట్లలో భాగం కాని స్వంత స్థలము కలిగిన వారు కూడా తగు డాక్యుమెంట్లు సమర్పించి ఎల్ఆర్ఎస్ అనుమతుల కొరకు https://lrsdtcp.ap.gov.in%/ ఆన్‌లైన్ వెబ్ పోర్టల్ నందు నేరుగా కాని లైసెన్సుడు టెక్నికల్ పర్సన్ వారి ద్వారా కాని దరఖాస్తు చేసుకొనగలరని తెలియజేశారు. గడువులోగా దరఖాస్తు చేయనటు వంటి అక్రమ లేఅవుట్లు మరియు ప్లాట్లపై చట్ట ప్రకారం చర్యలు తీసుకొనబడతాయని తెలియ జేశారు. ఇతర వివరాల కోసం చీమకుర్తి పురపాలక సంఘం నందు ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ నందు నేరుగా కాని, వార్డు సచివాలయాలలో కాని కార్యాలయ పని వేళలలో సంప్రదించవలసినదిగా తెలియజేశారు.

## హత్య కేసులో నిందితునికి జీవిత ఖైదు



సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని సంతమాగులూరు గ్రామానికి చెందిన ఎస్టీ కాలనీలో 2021 సంవత్సరం డిసెంబర్ 31వ తేదీన అదే కాలనీకి చెందిన రావూరి వెంకట నారాయణ తన భార్య మరియమను అతికిరాతకంగా హత్య గావించాడు ఆనాటి ఎస్సై శివన్నారాయణ 2022 జనవరి 1వ తేదీన కేసును నమోదు చేయగా ఈ కేసు పై జిల్లా కోర్టులో వాదనలు ముగిసిన తరువాత నిందితుడు రావూరి నారాయణకు జీవిత ఖైదు మరియు 8 వేల రూపాయల జరిమానా విధించినట్లు స్థానిక ఎస్సై పట్టాభి రామయ్య తెలిపారు ఆనాటి కేసులో ముద్దాయిగా ఉన్న రావూరి వెంకటనారాయణ తన భార్య మరియమ్మను అనుమానంతో శంకిస్తూ ఉండేవాడని హత్య జరిగిన రోజు రాత్రి 8 గంటల సమయంలో నిందితుడు ఇంటికి రాగా భార్య మరియమ్మ ఇంటిలో లేకపోవడంతో ఇంటికి వచ్చిన భార్యను నిందితుడు వెంకటనారాయణ దుర్భాషలాడి దాడి చేయబో గా తప్పించుకొని పారిపోతుండగా సుబాబుల్ నరికే కత్తితో భార్యను హత్య చేశాడు తరువాత శవాన్ని గ్రామంలోని మల్లారెడ్డి పొలం వద్ద పడేసి ఇంటికి వచ్చాడు నూతన సంవత్సర వేడుకలలో ఉన్న నిందితుని అల్లుడు రాచూరి ప్రసన్న మరి కొంతమంది నిందితుడిని నిలదీయగా తాను హత్య చేసి మల్లారెడ్డి పొలం వద్ద పంట కాలవలో వేసినట్టు తెలిపి పరాలయ్యాడు అప్పటి ఎస్సై జి శివన్నారాయణ నిందితున్ని అరెస్ట్ చేశారు ఒంగోలు జిల్లా జడ్జి ఏ భారతి హత్య జరిగిన విధానాన్ని పరిశీలించిన మీదట నిందితునికి జీవిత ఖైదు మరియు 8 వేల రూపాయల జరిమానా విధించినట్లు స్థానిక ఎస్సై పట్టాభి రామయ్య తెలిపారు. నిందితులకు శిక్ష పడటంలో మరియు సాక్షులు భయపడకుండా సాక్ష్యం చెప్పేందుకు సహకరించిన సీఐ వెంకటరావును ఎస్సై పట్టాభిరామయ్యను కోర్టు కానిస్టేబుల్ శ్రీను ను జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర ప్రత్యేకంగా అభినందించారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నేత్రదానం



పంగులూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రం పంగులూరు గ్రామానికి చెందిన పెంట్యాల వెంకట నారాయణ శుక్రవారం ఉదయం స్వర్గస్తులయ్యారు. పంగులూరు రోటరీ క్లబ్ సభ్యులు వెంకటనారాయణ మృతదేహానికి నివాళు లర్పించారు. రోటరీ క్లబ్ వారి సహకారంతో వెంకటనారాయణ నేత్రములు కుటుంబ సభ్యులు శంకరనేత్రాలయ, పెద్ద కాకాని వారికి దానం చేశారు. వైద్య బృందం వారు వచ్చి కుటుంబ సభ్యులు మరియు రోటరీ క్లబ్ అధ్యక్షులు డా. బత్తుల వీర నారాయణ, కార్యదర్శి రాయిణి రామారావు, జిల్లా మెడికల్ క్యాంప్ చైర్మన్ చిలుకూరి వీర రాఘవయ్య, రాయిణి వెంకట సుబ్బారావు తదితరుల సమక్షంలో నేత్రములు సేకరించారు. స్వర్గీయ వెంకట నారాయణ కుటుంబ సభ్యులకు రోటరీ క్లబ్ వారు తమ ప్రగాఢ సానుభూతిని తెలియ చేశారు.

## జిల్లా బీసీ సెల్ కమిటీ వైసిపి ప్రధాన కార్యదర్శిగా తెల్లమేకల గాంధీ



చీమకుర్తి, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రకాశం జిల్లా బీసీ సెల్ కమిటీ లో సంతనూతలపాడు నియోజకవర్గానికి చీమకుర్తి పట్టణానికి చెందిన "తెల్లమేకల గాంధీ"ని నియమించారు. వెనుకబడిన తరగతులు, పేద వర్గాలకు అత్యంత సన్నిహితంగా ఉంటూ మంచి మాట నేర్పరిగా ఉంటూ, వైయస్సార్ పార్టీ అభ్యున్నతి కోసం ఎనలేని కృషి చేస్తూ "బూచేపల్లి" కుటుంబానికి అత్యంత సన్నిహితంగా ఉంటూ ప్రకాశం జిల్లా బీసీ సెల్ కమిటీ లో ప్రధాన కార్యదర్శిగా తెల్లమేకల గాంధీని నియమించినందుకు వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు అభినందనలు తెలియజేశారు.

## మద్యం కల్తీనా, సరైందా నిర్ధారణ కోసం యాప్ ఏర్పాటు

### ఎక్సైజ్ సిఐ అరుణకుమారి




పొదిలి, మేజర్‌న్యూస్: పొదిలి సర్కిల్ పరిధిలోని మద్యం దుకాణాలలో మద్యం సరైనదా లేక కల్తీనా అని నిర్ధారించుకోవడానికి మద్యం దుకాణ దారుడు, మద్యం కొనుగోలుదారులకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో యాప్ ఏర్పాటు చేయడం జరిగిందని పొదిలి ప్రోహిబిషన్, ఎక్సైజ్ సీఐ అరుణకుమారి తెలిపారు. సెల్ ఫోన్ లోని ప్లే స్టోర్ ద్వారా ఏపీ ఎక్సైజ్ సురక్ష అనే యాప్పు ఆర్ కోడ్ ద్వారా మద్యం సరైనదా కాదా అని ఇరువురు తెలుసుకోవచ్చునన్నారు. ఈ యాప్‌ను మద్యం ప్రియులు ఉపయోగించుకోవాలని కోరారు.

## మోడీని ప్రజలు క్షమించరు

### బిజెపి పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత

### మండలంలో సంతకాల సేకరణలో ఇన్‌చార్జ్ శ్రీపతి సతీష్



టంగుటూరు, మేజర్‌న్యూస్ : ఓట్లదొంగ గద్దె దిగు అనే నినాదంతో ప్రజల మద్దతు కోరుతూ కొండెపి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీపతి సతీష్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ మండలాల్లోని కే. ఉప్పలపాడు, నిడమానూరు, మర్లపాడు గ్రామాల్లో జరిపారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ ఓట్ చోర్ గద్దె చోడ్ దేశవ్యాప్త ఉద్యమంలో భాగంగా కొండెపి నియోజకవర్గంలో తాము ప్రజల మద్దతు కోరుతున్నామని ప్రజలు కూడా నరేంద్ర మోడీ పట్ల విసిగి వేసారి పోయి ఉన్నారని కేవలం దొంగ ఓట్లు లక్షలలో చేర్చుకొని తమకు వ్యతిరేకంగా ఉన్న ఓట్లను తొలగించారని ఇది ప్రజాస్వామ్యానికి మంచిది కాదని తెలిపారు. రాహుల్ గాంధీ దేశవ్యాప్త ఉద్యమంలో దేశ ప్రజలను ఆకర్షించారని రాబోవు రోజుల్లో నరేంద్ర మోడీకి గడ్డు కాలమే అని రేపు బీహార్ ఎన్నికలలో కాంగ్రెస్ కూటమి దుందుభి మోగిస్తుందని రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ వైయస్ షర్మిలారెడ్డి నేతృత్వంలో బలపడబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నరేంద్రమోడీ వల్ల రాష్ట్రానికి ఏ ప్రయోజనం కలగడం లేదు కాబట్టి చంద్రబాబు కూడా బిజెపికి మద్దతు ఉపసంహరించాలని సతీష్ కోరారు. సంతకాల సేకరణ లో ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి నరేంద్ర మోడీకి వ్యతిరేకంగా బహిరంగంగా వ్యాఖ్యలు చేయడం బిజెపి పట్టు కోల్పోతుంది అన్న చెప్పడానికి ఇదే నిదర్శనం అని సతీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కాకర్లపూడి వేణు గోపాల్‌రావు, సుమంత్ చౌదరి, టంగుటూరు మండల నాయకులు గంగుల పోలయ్య, ఇతర కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ ఉద్యోగులకు 010 కింద వేతనాలు చెల్లించాలి

### కిరణ్‌కుమార్‌రెడ్డి

### జిల్లా గ్రంథాలయంలో 'టీ తాగుతూ మాట్లాడుకుందాం'లో ఉద్యోగులు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లా గ్రంథాలయ ఉద్యోగులకు 010 కింద వేతనాలు చెల్లించాలని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కిరణ్ కుమార్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రకాశం జిల్లా ఆధ్వర్యంలో 'టీ తాగుతూ మాట్లాడుకుందాం' కార్యక్రమాన్ని ప్రభుత్వ గ్రంథా లయం కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు సూర్యనారాయణ వీడియో సందేశాన్ని ఉద్యోగులకు వినిపించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు కిరణ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయ ఉద్యోగులకు 010 కింద వేతనాలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు టౌన్ అధ్యక్షుడు మోటా శ్రీనివాసరావు, డాక్టర్ మానసా, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి జీవి శివారెడ్డి, గ్రంథాలయ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు పివి సుబ్బారెడ్డి , గ్రంథాలయ సంస్థ జిల్లా అధ్యక్షులు వై వెంకటేశ్వర రెడ్డి, ప్రకాశం జిల్లా గ్రంథాలయ సంస్థ జిల్లా జిల్లా కార్యదర్శి రాష్ట్ర కోశాధికారి ఏ. ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు ఏ. భాస్కర రావు, జిల్లా మహిళా కన్వీనర్ డి. ధనమ్మ, గ్రంథాలయ సంస్థ పెన్షనర్ అధ్యక్షులు డివి సుబ్బారెడ్డి, రిటైర్డ్ ఉద్యోగులు ఓబివి సుబ్బారావు, డి. కోటేశ్వరరావు, సిహెచ్ సుగుణ రావు, శ్రీరామ్ మూర్తి, గ్రంథాలయ కార్యాలయ సిబ్బంది జి. సాంసన్, వై మృదుల్ కుమార్, లక్ష్మి , కొడమల సాంసన్, సునీల్, చంచరావు, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా దీపావళి మందులు అమ్మరాదు

### రేణింగవరం ఎస్సై వినోద్‌బాబు



పంగులూరు, మేజర్‌న్యూస్: దీపావళి పండుగ సందర్భంగా ఎవరైనా అనుమతి లేకుండా మందు లను అమ్మితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రేణింగవరం ఎస్సై వినోద్ బాబు శుక్రవారం తెలిపారు. పండుగ సందర్భంగా అనేకమంది దీపావళి మందులను దుకాణాలను ప్రారంభించి, అమ్మకాలు జరుపు తుంటారని, అలాంటి వారందరూ తప్పనిసరిగా లైసెన్స్ పొందాలని అన్నారు. రెవెన్యూ, పోలీస్, ఫైర్, ఈ మూడు శాఖల లో ఏదో ఒక శాఖ ద్వారా తప్పనిసరిగా అను మతి ఉండాలని అన్నారు. అనుమతి లేకుండా విక్రయాలు జరిపే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## పోలేరమ్మ, అంకాలమ్మ దేవత విగ్రహ ప్రతిష్ఠోత్సవంలో మాజీ ఎమ్మెల్యే ఉడుముల

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: మండలంలోని చిన్నారికట్ల గ్రామంలో ఉత్తరపు గమిడి శిల, గంగమ్మ, అంకమ్మ, పోలేరమ్మ దేవతల శిలా విగ్రహ ప్రతిష్ట తో పాటు శ్రీ పోతురాజు విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలలో కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులు రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఆయనకు మేళతాళాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణ,వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం నియోజకవర్గ అధ్యక్షులు ఏలూరి సంజీవరెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు.

